RNI NO : TEL TEL2023/46567

# అక్షర వేదం

తెలుగు దిన పత్రిక

ప్రతి అక్షరం ప్రజల పక్షం

www.aksharavedam.com

**విలేకరులు కావలెను**

తెలంగాణ ప్రాంతం అన్ని జిల్లాల నుండి స్టాఫ్ రిపోర్టర్లు, జిల్లా ఇంచార్జిలు, మండల రిపోర్టర్లు అర్జెంటుగా కావలెను అనుభవం ఉన్నా లేకున్నా తీసుకోబడును.

చీఫ్ ఎడిటర్: పందిల్ల రవీందర్ (9030653934)
ఎడిటర్ : పొన్నం ప్రసాద్ గౌడ్ (9666992524)

కరీంనగర్ సంపుటి : 03 సంచిక - 195 పేజీలు - 08 వెల - 02/- శనివారం 07 జూన్ 2025

## బిఆర్ఎస్ కాదు..
# అది డిఆర్ఎస్



☛అదో దెయ్యాల రాజ్యసమితి☛కవిత వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనం ☛ఫామ్ హౌజ్‌లో నిద్రపోతున్న దెయ్యాల నేత☛మూసీ ప్రక్షాళన చేస్తామంటే ఎందుకు అడ్డుకుంటారు☛తిరుమలలాగా యాదగిరి గుట్ట అభివృద్ధి☛యాదగిరి గుట్టలో యూనివర్సిటీ ఏర్పాటు చేస్తాం☛యాదగిరిగుట్ట పర్యటనలో సిఎం రేవంత్ విమర్శలు



**అక్షర వేదం/భువనగిరి,జూన్6:** పదేళ్లలో ఏ ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేకపోయిన ఘనత బిఆర్ఎస్‌దని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. యాదగిరిగుట్ట వద్ద అపచారానికి మూల్యం చెల్లించుకున్నారు. పాపాలు చేసినందునే మీ పరిస్థితి ఆ విధంగా మారింది. తమ పార్టీలో దెయ్యాలు చేరాయని ఆ పార్టీ నాయకురాలే చెప్పారు. జవాబివ్వలేక దెయ్యాల నేత ఫాంహౌస్‌లో నిద్రపోతున్నారు. బీఆర్ఎస్ కాదు.. డీఆర్ఎస్.. దెయ్యాల రాజ్యసమితి. కొరివి దెయ్యాలను తరిమికొట్టే బాధ్యత నేను తీసుకుంటా. అందుకు కార్యకర్తల సహకారం కావాలని రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలో రూ.1500 కోట్లతో చేపట్టే పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడారు. బంగారు తెలంగాణ ముసుగులో పదేళ్లు దోచుకున్న వాళ్లా నన్ను ప్రశ్నించేది.

మిగతావి 2లో

## కాళేశ్వరం రిపోర్ట్ త్వరగా
# బయట పెట్టాలి

☛తాత్సారం చేస్తే వదిలే ప్రసక్తి లేదు
☛కంఠంపై తుపాకి పెట్టినా నిజాలే చెబుతా
☛తుమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టుకు మహారాష్ట్ర ఒప్పుకోలే
☛కేబినేట్ ఆమోదం తరవాత త్రీమెన్ కమిటీ వేశారు
☛కాళేశ్వరం నిర్ణయం మొత్తం కెసిఆర్‌దే
☛జస్టిస్ ఘోష్ కమిషన్ విచారణలో ఈటెల వెల్లడి



**అక్షర వేదం/హైదరాబాద్,జూన్ 6:** కాళేశ్వరం రిపోర్ట్ త్వరగా బయట పెట్టాలని.. రిపోర్ట్ విషయంలో తాత్సారం చేస్తే వదిలే ప్రసక్తి లేదని బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు. కాళేశ్వరం విచారణ అనంతరం ఎంపీ మీడియాతో మాట్లాడుతూ.. కంఠంపై తుపాకీ పెట్టినా ఈటెల నిజమే మాట్లాడుతారని స్పష్టం చేశారు. ఆర్థిక మంత్రిగా ఉన్నప్పుడు డిజైన్లు, నిర్మాణంతో సంబంధం ఉందా అని కమిషన్ అడిగిందని.. తనకేం సంబంధం లేదని చెప్పానన్నారు. కాళేశ్వరం కార్పొరేషన్‌పై అధికారం ఉండేదా అని అడగ్గా.. తనకు ఎలాంటి అధికారం లేదని చెప్పినట్లు తెలిపారు. కాళేశ్వరం నిర్మాణం క్వాలిటీ- గురించి ఇంజనీర్లు చూసుకోవాలని.. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు హరీష్ నాయకత్వంలో కేబినెట్ సబ్ కమిటీ వేశారన్నారు. మంత్రివర్గ ఉపసంఘం, సీడబ్ల్యూసీ రిపోర్ట్ ఆర్థిక శాఖ ముందు

మిగతావి 2లో

## రూ.25వేల కోట్ల అవినీతి
# ఆరోపణల కేసు

- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌కు సుప్రీం నోటీసులు



**అక్షర వేదం/న్యూఢిల్లీ,జూన్ 6:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌కు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. కాంగ్రెస్ సర్కార్‌పై కేటీఆర్ చేసిన రూ.25వేల కోట్ల అవినీతి ఆరోపణల కేసులో సుప్రీం నోటీసులిచ్చింది. కాంగ్రెస్ నాయకురాలు ఆత్రం సుగుణ దాఖలు చేసిన పిటిషన్‌పై శుక్రవారం సుప్రీంలో విచారణ జరిగింది. జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ సతీశ్ చంద్రశర్మతో కూడిన ధర్మాసనం పిటిషన్‌ను విచారించింది. మూసీ ప్రక్షాళన పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం రూ.25 వేల కోట్ల కుంభకోణానికి పాల్పడిందంటూ కేటీఆర్ గతంలో ఆరోపణలు చేశారు. దీంతో కేటీఆర్ చేసిన ఆరోపణలపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ నాయకురాలు ఆత్రం సుగుణ.. ఉట్నూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

మిగతావి 2లో

## చినాబ్ వంతెన కశ్మీర్ పురోగతికి
# ప్రతిబింబం

☛కశ్మీర్‌లో అభివృద్ధిని ఎవ్వరూ ఆపలేరు
☛ఆపరేషన్ సిందూర్‌తో ఉగ్రవాదులకు బుద్ధి చెప్పాం
☛పర్యాటకాన్ని దెబ్బతీసి..పేదల పొట్టకొట్టాలని పాక్ పన్నాగం
☛రైలు వంతెన ప్రారంభించిన అనంతరం ప్రధాని మోడీ వెల్లడి
☛బ్రిటిషర్లు కూడా చేయలేని పనిని మోడీ చేసి చూపారన్న ఒమర్



**అక్షర వేదం/శ్రీనగర్, జూన్ 06:** చినాబ్ వంతెన ప్రారం భోత్సవం జమ్మూకశ్మీర్ పురోగతికి ప్రతిబింబమని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా.. కశ్మీర్‌లో అభివృద్ధిని ఆపలేరన్నారు. పహల్గాం ఉగ్రదాడి తర్వాత తొలిసారి కశ్మీర్ లోయలో పర్యటించిన ప్రధాని.. ప్రపంచంలోనే ఎత్తైన బ్రిడ్జిగా నిలిచిన చినాబ్ వంతెనను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు- చేసిన కార్యక్రమంలో మోదీ మాట్లాడుతూ.. పహల్గాం దాడి, ఆపరేషన్ సిందూర్ గురించి ప్రస్తావించారు. ఉగ్రవాదులకు తగిన గుణపాఠం చెప్పామని పునరుద్ఘాటించారు. మన పొరుగు దేశం పర్యాటకానికి, మానవత్వానికి వ్యతిరేకం. మన పర్యాటకాన్ని దెబ్బతీసి పేదల పొట్టగొట్టాలని చూస్తోంది. ఆదిల్ హుస్సేన్ గుర్రం మీద పర్యాటకులను తీసుకెళ్లే పోనీవాలా. తన కుటుంబాన్ని పోషించేందుకు కష్టపడే అతడు.. ఆ రోజు ఉగ్రవాదులతో వీరోచితంగా పోరాడాడు. అతడినీ ఉగ్రవాదులు పొట్టనబెట్టుకున్నారు. ఉగ్రవాదంపై పోరాటంలో వెనక్కి

మిగతావి 2లో



**బనకచర్లతో తెలంగాణకు అన్యాయం**




## కాళేశ్వరంపై ఈటెల
# డొంకతిరుగుడు

☛అవినీతి జరగలేదన్నట్లుగా వ్యాఖ్యలు
☛కెసిఆర్‌తో కుమ్మక్కయినట్లు స్పష్టం
☛మండిపడ్డ పిసిసి చీఫ్ హేష్ కుమార్ గౌడ్



**అక్షర వేదం/హైదరాబాద్,జూన్ 6:** కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో కేసీఆర్ తప్పేమీ లేదన్నట్లుగా, అంతా కేబినెట్ నిర్ణయం మేరకే జరిగిందని ఈటెల రాజేందర్ బుకాయిస్తున్నారని టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మండిపడ్డారు. ఆర్థిక మంత్రిగా ఉన్న వ్యక్తి ప్రాజెక్టు నిధులతో తనకు సంబంధమే లేదని అనడం హాస్యాస్పదమని వ్యాఖ్యలు చేశారు. దేశమంతా కాళేశ్వరం ప్రాజెక్టులో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని కోడై కూసిందన్నారు.కాళేశ్వరం కమిషన్ విచారణ అనంతరం బీజేపీ ఎంపీ ఈటెల చేసిన వ్యాఖ్యలపై

మిగతావి 2లో

**నాలాల ఆక్రమణపై స్పెషల్ డ్రైవ్: హైడ్రా**



## బనకచర్లపై బిఆర్ఎస్ తరపున
# సుప్రీంలో కేసు వేస్తాం

☛అబద్దాలతో కాలం గడుపుతున్న సిఎం, మంత్రులు
☛ఎపి గోదావరి, కృష్ణాలు దోచుకుంటున్నా కళ్లు తెరవరా
☛కేంద్రంతో పోరాటం చేయకుండా బిజెపి సైలెంట్ అయ్యింది
☛ఉద్యోగులకు డిఎపై కేబినేట్‌లో ఇంతగా చర్చలా
☛ప్రభుత్వం తీరుపై మండిపడ్డ హరీష్ రావు



**అక్షర వేదం/సిద్దిపేట,జూన్ 6:** అబద్దాలకు బ్రాండ్ అంబాసిడర్ రేవంత్ రెడ్డి అనుకున్నం, కానీ ఆయన్ని మించి తాత అయ్యిండు ఉత్తమ్ కుమార్ రెడ్డి అని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. ఉత్తమ్ అబద్దాలు చూస్తే గోబెల్స్ అనేవాడు ఉంటే ఉరి పెట్టుకునేవాడు అని హరీశ్ రావు అన్నారు. దుబ్బాకలో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు- బీజేపీ ఎంపీలపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రభుత్వ కేబినెట్ సమావేశం నిరాశపరిచిందని మాజీ మంత్రి హరీష్ రావువ్యాఖ్యలు చేశారు. ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం మరిచిపోయిందన్నారు. గాలి మోటార్‌పై తిరుగుతూ గాలి మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఒక్క డీఏ ఇచ్చేందుకు ముచ్చటగా మూడు కమిటీలు వేశారని... దీనికి కేబినెట్‌లో అయిదు గంటల చర్చ చేశారని వ్యాఖ్యలు చేశారు. ఉద్యోగులను కాంగ్రెస్ ప్రభుత్వం నిట్ట నిలువునా ముంచుతోందన్నారు. తక్షణమే మూడు డీఏలు చెల్లించాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తోందన్నారు. ఉద్యోగస్తులపై

మిగతావి 2లో

## రూ.25వేల కోట్ల అవినీతి ఆరోపణల కేసు

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ నేత ఫిర్యాదుతో కేటీఆర్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. తనపై నమోదైన కేసును కొట్టివేయాలని గతంలోనే కేటీఆర్ హైకోర్టును ఆశ్రయించారు. వాదనలు విన్న హైకోర్టు.. కేటీఆర్‌పై నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టి వేస్తూ తీర్పు ఇచ్చింది. అయితే హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ సుగుణ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై శుక్రవారం విచారణ జరుగగా.. పిటిషన్‌పై సమాధానం చెప్పాలంటూ కేటీఆర్‌కు సుప్రీం ధర్మాసనం నోటీసులు జారీ చేసింది.

## బనకచర్లతో తెలంగాణకు అన్యాయం

(మొదటి పేజీ తరువాయి)

చట్టం ప్రకారం ముందుకెళ్తామని ఆయన హామీ ఇచ్చారు. ఏపీ ఉల్లంఘనలను పూర్తిగా లేఖల్లో వివరించాం. చట్టవిరుద్ధంగా ఏపీకి కేంద్రం సహకరిస్తుందని అనుకోవట్లేదు. తెలంగాణకు అన్యాయం జరిగితే.. ఎంత వర-కై-నా పోరాడుతాం. తెలంగాణ నీటి హక్కుల కోసం రాజీలేని పోరాటం చేస్తాం.. వెనక్కి తగ్గేదేలే. కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ కేంద్రాన్ని ఒప్పించాలి. కృష్ణాలో అన్యాయం జరుగుతుంటే పదేళ్లు భారాస సహకరించింది. ఉమ్మడి ఏపీలో కృష్ణా నీటిలో తెలంగాణ వాటా 724 టీ-ఎంసీలు ఏపీకి వెళితే భారాస హయాంలో 1,254 టీ-ఎంసీలు తరలించారు. కాళేశ్వరానికి వృథా ఖర్చు చేయకుంటే కృష్ణా ప్రాజెక్టులు అన్నీ పూర్తయ్యేవి. తుమ్మిడిహట్టి దగ్గర కాకుండా.. మేడిగడ్డ వద్ద కట్టడం వల్ల రూ.68వేల కోట్లు- కాళేశ్వరం ప్రాజెక్టుకు అదనపు ఖర్చు అయింది. ఏపీకి 512 టీ-ఎంసీలు, తెలంగాణకు 299 టీ-ఎంసీలు చాలని సంతకం చేసింది భారాస ప్రభుత్వం కాదా? కృష్ణా నీళ్లలో అప్పుడు మోసం చేసి ఇప్పుడు భారాస నేతలు నాటకాలు ఆడుతున్నారని మంత్రి ఉత్తమ్ మండిపడ్డారు.

## నాలాల ఆక్రమణపై స్పెషల్ డ్రైవ్: హైడ్రా



**అక్షర వేదం/హైదరాబాద్,జూన్ 6:** హైదరాబాద్ నగరంలోని నాలాలపై స్పెషల్ డ్రైవ్ చేపట్టినట్లు హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. ఆక్రమణలను కూల్చివేత లక్ష్యంగా ముందుకు సాగుతామన్నారు. నాలాలను ఆక్రమించిన వారిని వదలబోమన్నారు. వచ్చే 4 నెలల పాటు ఈ అంశంపైనే దృష్టి పెడుతున్నట్లు చెప్పారు. వరదనీరు నిలిచే ప్రాంతాలపై ప్రత్యేక అధ్యయనం చేయనున్నట్లు- తెలిపారు. నాలా, నీటి వనరుల ఆక్రమణలపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు.నాలాలపై అక్రమంగా నిర్మించిన వాణిజ్య భవనాలను తొలగిస్తామని.. పేదల నిర్మాణాల అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. రసూల్‌పురా నాలాపై అక్రమ నిర్మాణాలను కూల్చివేశామని రంగనాథ్ తెలిపారు.

## ఆటోను ఢీకొన్న లారీ: ఇద్దరు మృతి




**అక్షర వేదం/సంగారెడ్డి,జూన్ 6:** జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. వేగంగా దూసుకొచ్చిన ఓ లారీ అదుపుతప్పి ఆటోను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఇద్దరు యువకులు ప్రాణాలు కోల్పోయారు. శుక్రవారం సదాశివపేటలో ఈ ప్రమాదం చోటు-చేసుకుంది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాలను స్వాధీనం చేసుకుని పోస్ట్ మార్టం కోసం ఆస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో చనిపోయిన వారిని సాయికిరణ్, అభిషేక్‌గా పోలీసులు గుర్తించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## ఇథనాల్ కంపెనీ అనుమతులు బిఆర్ఎస్ పుణ్యమే: సంపత్

**అక్షర వేదం/హైదరాబాద్,జూన్ 6:** బిఆర్ఎస్ ఎంఎల్ఏ హరీష్‌రావు శవరాజకీయాలు చేస్తున్నారని ఎఐసిసి సంపత్ కుమార్ తెలిపారు. బిఆర్ఎస్ రాజకీయ కుట్రలో భాగంగానే ధన్వాడ ఘటన జరిగిందని, రైతులపై బిఆర్ఎస్ కార్యకర్తలు దాడులు చేశారని మండిపడ్డారు. ఇథనాల్ కంపెనీకి అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వమే అనుమతి ఇచ్చిందని గుర్తు చేశారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుమతులు ఇచ్చాయని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఎలాంటి అనుమతి ఇవ్వలేదని సంపత్ కుమార్ తెలియజేశారు. రైతుల భూములను ప్రభుత్వం లాక్కోలేదని స్పష్టం చేశారు. ప్రజల జీవితాలతో హరీష్‌రావు రాజకీయం చేయొద్దని సూచించారు. జోగులాం బ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం రాజోలి మండల పరిధిలో పెద్ద ధన్వాడ గ్రామంలో నిర్మించతలపెట్టిన ఇథనాల్ ఫ్యా క్టరీ నిర్మాణంపై 12 గ్రామాల ప్రజలు దాడి చేసిన విషయం తెలిసిందే.

# బిఆర్ఎస్ కాదు.. అది డిఆర్ఎస్

(మొదటి పేజీ తరువాయి)

వాసాలమర్రి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని ఇళ్లన్నీ కూలగొట్టారు. ఆ తర్వాత కేసీఆర్ ఆ గ్రామాన్ని పట్టించుకోలేదు. పదేళ్లు దోచుకొని రాష్ట్రాన్ని రావణ కాష్టంలా మార్చారు. రూ.8లక్షల కోట్లు- అప్పులు చేసి రాష్ట్రాన్ని దివాళా తీశారు. విద్యార్థులు, రైతులు, ఉద్యమకారులను పొట్టన పెట్టుకున్నారు. పేదలను తప్పుదోవ పట్టించి ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు. రూ.20లక్షల కోట్లు ఉంటే రూ.2వేల కోట్లతో ఎస్-ఎల్‌బీసీ పూర్తి చేయలేదు అంటూ నిప్పులు చెరిగారు. యాదాద్రిని తిరిగి యాదగిరిగుట్టగా మార్చాం. కొండపై భక్తులు నిద్రించేలా.. ఆటోలు నడిచేలా చేస్తాం. 60 కిలోల బంగారంతో ఆలయ గోపురం నిర్మాణం చేపట్టాలని నిర్ణయించాం. టీటీడీ బోర్డు మాదిరిగా తెలంగాణలోనూ వైటీడీ ఏర్పాటు చేశాం. యాదగిరిగుట్టలోని విద్యాసంస్థలను వర్సిటీ స్థాయికి అభివృద్ధి చేస్తాం. ఎవరు అడ్డంపడినా సరే.. మూసీ ప్రక్షాళన చేసి నల్గొండ రైతులను ఆదుకుంటాం. గోదావరి జలాలతో మూసీ నదిని నింపుతాం. సబర్మతి, గంగా నదులు ప్రక్షాళన చేసుకోవచ్చు.. మూసీ నదిని మాత్రం ప్రక్షాళన చేయకూడదా అని ప్రశ్నించారు. సభలో మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్క, దామోదర రాజనర్సింహ, ఎంపీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

# కాళేశ్వరం రిపోర్ట్ త్వరగా బయట పెట్టాలి

(మొదటి పేజీ తరువాయి)

పెట్టారని తెలిపారు. నిజాయితీగా ఉండాలని కోరే పార్టీ బీజేపీ అని ఎంపీ తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు సృష్టికర్త కేసీఆర్ అని ఆయనే చెప్పుకున్నారని.. ప్రాజెక్టు కట్టాలనే ఆలోచన ఆనాటి ప్రభుత్వానిదే అని స్పష్టం చేశారు. కాళేశ్వరంపై నిర్ణయం తీసుకుంది కేసీఆర్ అని.. అప్పుడు ఆయనే బాస్ అన్నారు. 25 ఏళ్ల రాజకీయ జీవితంలో ఏ పార్టీలో ఉన్నా విలువలతో ఉన్నట్లు తెలిపారు. తెలంగాణలో మొట్టమొదటి ఆర్థిక మంత్రిగా పనిచేశానన్నారు. తెలంగాణ సాధించుకుంది నీళ్లు, నిధులు, ఉద్యోగాల కోసమని చెప్పారు. 2006లో తుమ్మిడిహట్టి రూ.16 వేలు ఉంటే 2015లో రూ.38 వేల కోట్లకు పెరిగిందన్నారు. తుమ్మిడిహట్టి దగ్గర కట్టాలని అనుకున్నా మహారాష్ట్ర ఒప్పుకోలేదన్నారు. మూడు బ్యారేజీలు సీడబ్ల్యూసీ రిపోర్ట్, టెక్నికల్ కమిటీ- ఆధ్వర్యంలో కట్టారన్నారు. మూడు బ్యారేజీలు సబ్ కమిటీ, టె-క్నికల్ కమిటీ రిపోర్టు ఆధారంగా కట్టారని వెల్లడించారు. మొదట రూ.63వేల కోట్ల అంచనాతో ప్రారంభం అయితే.. రైతుల డిమాండ్ మేరకు రూ.82 వేల కోట్లకు పోయిందన్నారు. కాళేశ్వరం కార్పొరేషన్ ఏ పర్పస్ కోసం పెట్టారని కమిషన్ ప్రశ్నిస్తే.. కాళేశ్వరం కార్పొరేషన్‌కు ఫైనాన్స్ శాఖకు సంబంధం లేదని చెప్పినట్లు తెలిపారు. 'మా బతుకులో నిబద్ధతతో ఉంది... నా గొంతుపై తుపాకీ పెట్టినా నిజాలే మాట్లాడతా. ఎవరు పిలిచినా ఎక్కడైనా నిజాలే చెప్తా. కొందరు బట్టకాల్చి మీదేస్తే నాకేమీ కాదు' అని అన్నారు. మూడు బ్యారేజీలు రూ.10వేల కోట్ల లోపే అని చెప్పారు. కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్‌ను త్వరగా బయటపెట్టాలని.. నిజమైన దోషులు ఎవరో ప్రభుత్వం తేల్చాలని రాజేందర్ డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ అవకతవకలపై పీసీ ఘోష్ కమిషన్ విచారణ కొనసాగుతోంది. శుక్రవారం బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ కమిషన్ ముందు విచారణకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఓపెన్ కోర్టులో ఈటెలతో అంతా నిజమే చెప్తానని కమిషన్ ప్రమాణం చేయించింది. అనంతరం కమిషన్ ప్రశ్నలు సంధించింది. కమిషన్ ముందు 113వ సాక్షిగా మాజీ మంత్రి హాజరయ్యారు. దాదాపు 40 నిమిషాల పాటు-విచారణ సాగింది. బ్యారేజీల నిర్మాణం, కాళేశ్వరం కార్పొరేషన్, డీపీఆర్‌పై మొత్తం 19 ప్రశ్నలను కమిషన్ సంధించింది. కేబినెట్ నిర్ణయం తీసుకున్న తర్వాతే మూడు బ్యారేజీల నిర్మాణం మొదలుపెట్టామని చెప్పారు. తుమ్మిడిహట్టి వద్ద బ్యారేజీ నిర్మాణానికి మహారాష్ట్ర ఒప్పుకోలేదని తెలియజేశారు. మహారాష్ట్ర ఒప్పుకోకపోవడంతో 150 నుంచి 148 కుదించామన్నారు.

# చినాబ్ వంతెన కశ్మీర్ పురోగతికి ప్రతిబింబం

(మొదటి పేజీ తరువాయి)

తగ్గేది లేదు. పాక్ కుయుక్తులను భారత్ ఎప్పటికప్పుడు ఎండగడుతూనే ఉంటుంద న్నారు.. ఉగ్ర కుట్రలకు దీటుగా బదులిస్తున్నాం. కశ్మీర్‌లో పర్యాటకాన్ని ధ్వంసం చేయా లని, దేశంలో అల్లర్లు సృష్టించాలనిపహల్గాంలో ఉగ్రవాదులు దాడికి పాల్పడ్డారు. అమాయక ప్రజల ప్రాణాలు పొట్టనబెట్టుకున్నారు. దానికి ప్రతీకారంగా ఆపరేషన్ సిందూర్‌తో మన శక్తి ఏంటో చూపించాం. సరిగ్గా నెల రోజుల క్రితం పొరుగు దేశంలోని ఉగ్ర స్థావరాలను నేలమట్టం చేశాం. పాక్ నాయకత్వానికి నిద్ర లేకుండా చేశాం. ఎన్ని కుట్రలు పన్నినా కశ్మీర్ అభివృద్ధిని అడ్డుకోలేరని మోదీ పునరుద్ఘాటించారు. ఈఫిల్ టవర్ కన్నా ఎత్తైన వంతెనను నిర్మించుకున్నాం. భారత ఇంజినీరింగ్ నైపుణ్యానికి చినాబ్ బ్రిడ్జ్ ఓ ప్రతీక. ఈ వంతెన నిర్మాణంతో ఈ ప్రాంతం పర్యాటక ఆకర్షణగా నిలుస్తుంది. ఈ బ్రిడ్జ్ నిర్మాణంలో ఎన్నో సవాళ్లు ఎదురైనా.. మాతా వైష్ణోదేవి ఆశీర్వాదంతో ఇది సాధ్యమైంది. ఈ రోజుతో భారత రైల్వే నెట్‌వర్క్‌తో కశ్మీర్ కూడా అనుసంధానమైంది. ఇక కశ్మీర్ నుంచి కన్యాకుమారి అనేది వాస్తవ రూపంలోకి వచ్చినట్లయ్యింది. ఈ రోజు కోసం అనేక తరాలు ఎదురుచూశాయి. సీఎం ఒమర్ అబ్దుల్లా కూడా 8వ తరగతి నుంచే ఈ ప్రాజెక్ట్ కోసం కలలు కన్నారు. ఇప్పుడు భాజపా ప్రభుత్వం దాన్ని నెరవేర్చిందని ప్రధాని మోదీ తెలిపారు.శతాబ్దాల కలను నెరవేరుస్తూ ప్రపంచంలోనే ఎత్తైన రైల్వే ఆర్చ్ బ్రిడ్జి చీనాబ్ రైల్ బ్రిడ్జిని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం నాడు ప్రారంభించారు. కట్‌డా నుంచి కాశ్మీర్‌కు వెళ్లే వందేభారత్ రైలుకు జెండా ఊపడం ద్వారా వంతెన అందుబాటులోకి వచ్చింది. బ్రిటిషర్ల కాలం నాటి ప్రణాళిక ఇన్నేళ్లకు కార్యరూపం దాల్చిందంటూ ప్రధాని మోదీపై కాశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా ప్రశంసలు కురిపించారు. బ్రిటిషర్లు చేయలేని పని మోదీ చేశారని ఈ సందర్భంగా ఏర్పాటు- చేసిన కార్యక్రమంలో ఒమర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ -ట్రైన్ సర్వీస్ కోసం ఎందరో కలలు కన్నారని, బ్రిటిషర్లు ఆ పని చేయలేకపోయినప్పటికీ ప్రధాని దానిని పూర్తి చేశారన్నారు. ఇప్పుడు కాశ్మీర్ లోయకు యావద్దేశంతో అనుసంధానం జరిగిందని అన్నారు. ఉధంపూర్-శ్రీనగర్-బారాముల్లా రైల్ లింగ్ ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన చినాబ్ వంతెన మోడ్రన్ ఇంజనీరింగ్ అద్భుతంగా నిలిచింది. 1,315 మీటర్ల పొడవు, 359 మీటర్ల ఎత్తుతో నిర్మించిన ఈ వంతెన ప్రపంచంలో ఎత్తైన ఐఫిల్ టవర్ టవర్ కంటే 30 మీటర్లు ఎక్కువ కావడం విశేషం. 2002లో అటల్ బిహారీ వాజ్‌పేయి హయాంలో ఈ ప్రాజెక్టుకు రూపకల్పన జరిగింది. 23 ఏళ్ల తర్వాత ప్రధానమంత్రి మోదీ దీనిని సాకారం చేశారు. చీనాబ్ బ్రిడ్జి వంతెన ప్రారంభోత్సవానికి రాజకీయ ప్రాధాన్యత ఉందని ఒమర్ అబ్దుల్లా పేర్కొంటూ, ఇందుకు గత నాయకులు ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. త్వరలోనే జమ్మూకాశ్మీర్‌కు తిరిగి రాష్ట్ర హోదా లభిస్తుందన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. అటల్ బిహారీ వాజ్‌పేయి పేరును ఈ సందర్భంగా గుర్తుచేసుకోకుంటే తాను తప్పుచేసిన వాడినవుతానని సీఎం అన్నారు. తాను 8వ తరగతిలో ఉన్నప్పుడు ప్రాజెక్టుకు శంకుస్థాపన జరిగిందని ఒమర్ గుర్తుచేసుకున్నారు. ఇప్పుడు తన వయస్సు 55 ఏళ్లని, ఇప్పటికి ప్రాజెక్టు పూర్తయిందని చెప్పుకొచ్చారు. ఈ ప్రాజెక్టులు జాతీయ ప్రాధాన్యత కలిగినవిగా వాజ్‌పేయి హోదా ఇవ్వడం, అలాగే బడ్జెట్‌ను పెంచడం వల్లే నేడు ఇది సాకారమైందని అన్నారు.జమ్మూకాశ్మీర్‌లోని అనంతనాగ్ స్టేషన్ నుంచి బనిహాల్ టన్నెల్, కాట్రా స్టేషన్, ఇప్పుడు చీనాబ్ బ్రిడ్జ్.. ఇలా ప్రతి కీలక ప్రాజెక్టులో ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో పాలుపంచుకునే అవకాశం కలగడం తన అదృష్టమని ఒమర్ అబ్దుల్లా అన్నారు. ఈ వంతెన లాగానే పలు మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు శరవేగంగా నిర్మాణమవు తున్నాయని చెప్పారు. చీనాబ్ రైల్వే బ్రిడ్జి అంటే కేవలం స్టీలు, కాంక్రీట్‌తో నిర్మితమైనదే కాదని, తరతరాల ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపమని తెలిపారు. జమ్మూకశ్మీర్ ప్రజలకు ఇది ఎంతో ఉపయుక్తంగా ఉంటు-దని చెప్పారు. వికసిత్ జమ్మూకాశ్మీర్ లక్ష్య సాధనకు చిత్తశుద్ధితో పనిచేస్తామని, జమ్మూకాశ్మీర్ ప్రజల తరఫున ప్రధానమంత్రికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానని అన్నారు.

# కాళేశ్వరంపై ఈటెల డొంకతిరుగుడు

- ఆమోదయోగ్యం కాదంటూకేంద్రానికి లేఖలు
- తెలంగాణ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి



**అక్షర వేదం/హైదరాబాద్,జూన్ 6:** బనకచర్లతో తెలంగాణకు అన్యాయం జరుగుతోందని తెలంగాణ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. అంతర్రాష్ట్ర జలవిధా నాలకు, జీఆర్ఎంబీ, సీడబ్ల్యూసీ, అపెక్స్ కౌన్సిల్ నిబంధన లకు విరుద్ధంగా బనకచర్ల ప్రాజెక్టు ఉందని ఆక్షేపించారు. ఈ ప్రాజెక్టను తెలంగాణ ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించదని మరోమారు స్పష్టం చేశారు. బనకచర్ల ప్రాజెక్టుపై అభ్యంతరం తెలుపుతూ కేంద్రమంత్రులు సీఆర్‌పాటిల్, నిర్మలా సీతారామన్‌కు లేఖలు రాశామని చెప్పారు.ఏపీ నుంచి ఎలాంటి ప్రతిపాదనలు రాలేదని.. వస్తే అన్ని నిబంధనలు పరిశీలిస్తామని పాటిల్ చెప్పారు. మహేష్ గౌడ్ స్పందించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతికి సంబంధించి విచారణ అనంతరం ఈటెల వ్యాఖ్యలు ఆశ్చర్యం కలిగించా యన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కేసీఆర్ కుటుంబా నికి ఏటీఎంలా మారిందని... వేల కోట్ల అవినీతి జరిగిందంటూ గతంలో అనేక సార్లు ప్రధాని సహా పలువురు ఆరోపణలు చేశారని గుర్తుచేశారు. కానీ ఈటెల అందుకు భిన్నంగా ఈరోజు కమిషన్ ఎదుట ఇచ్చిన వివరణను చూస్తే కేసీఆర్‌తో కుమ్మక్కయినట్లు- స్పష్టమైంద న్నారు. కాళేశ్వరంలో ఈటెలకు కూడా వాటాలు ముట్టినందునే కేసీఆర్‌కు అనుకూలంగా మాట్లా డారని ఆరోపించారు. కేసీఆర్ కుటుంబం అవినీ తిపై పల్లెత్తు మాట కూడా విచారణ కమిషన్ ఎదుట ఎందుకు చెప్పలేదని ఈ-టె-లను ప్రశ్నించారు. ప్రజలు, రైతుల నుంచి వచ్చిన ఒత్తిళ్ల మేరకే కాళేశ్వరం ప్రాజెక్టు అంచనాలను పెంచినట్లు- ఈటెల చెప్పడం చూస్తుంటే ఆశ్చర్యమేస్తోందన్నారు. ఈ-టె-ల ఇంకా బీఆర్ఎస్‌లోనే ఉన్నట్లు-ందని అన్నారు. కేసీఆర్‌ను కాపాడేందుకు పూర్తిగా వకాల్తా పుచ్చుకుని వివరణ ఇచ్చినట్లు- ఎంపీ మాటల ద్వారా కన్పిస్తోందన్నారు. పక్కా ప్రీ ఎ÷-లాన్ ప్రకారం కేసీఆర్, హరీష్ రావు, ఈ-టె-ల కూడబలుక్కుని ఒక్కటే సమాధానాలు చెప్పాలని, అవినీతి జరగలేదని బుకాయించేందుకు సిద్ధమై వచ్చి పచ్చి అబద్ధాలు వల్లిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ-టె-ల వ్యాఖ్యలు చూస్తుంటే హరీష్ రావుతో ఆయన రహస్యంగా భేటీ- అయ్యారని తాను చెప్పిన మాటలు నిజమని తేలిందన్నారు. టెక్నికల్ కమిటీ- ఇచ్చిన నివేదిక ఆధారంగానే ప్రాజెక్టు కట్టారని చెబుతున్నారన్నారు. కాళేశ్వరంలో వేల కోట్ల అవినీతి జరిగిందని మొత్తుకున్న బీజేపీ నాయకులు ఇప్పుడ ఏ ముఖం పెట్టు-కుని మాట్లాడతారని ప్రశ్నించారు. బీఆర్ఎస్‌తో బీజేపీకి ఉన్న లోపాయికారి ఒప్పందం మేరకే కేసీఆర్‌ను కాపాడేందుకు ఈటెలతో వివరణ ఇప్పించారా అని నిలదీశారు. దీనిపై బీజేపీ నాయకత్వం సమాధానం చెప్పాలన్నారు. లేదంటే ప్రధాని సహా బీజేపీ పెద్దలకు కూడా వాటాలు ముట్టినట్లే అని.. బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటేనని ప్రజలంతా భావించాల్సి వస్తుందన్నారు. 'కాళేశ్వరం విషయంలో బీజేపీ తన పంథా మార్చుకుందా? ఈ-టె-ల ఇచ్చిన వివరణ ఆయన సొంతమా? లేక బీజేపీ విధానమా? కాళేశ్వరంలో అవినీతి జరిగిందని బీజేపీ చెబుతుంటే... అసలు అవినీతే జరగలేదని మాట్లాడుతున్న ఈ-టె-లపై చర్యలు తీసుకునే దమ్ముందా? కాళేశ్వరంలో జరిగి న అవినీతిపై విచారణ జరిపించేందుకు సిద్ధమా?' అంటూ మహేష్ కుమార్ గౌడ్ సవాల్ విసిరారు.

# బనకచర్లపై బిఆర్ఎస్ తరపున సుప్రీంలో కేసు వేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

సర్కార్ కేసులు పెడుతోందన్నారు. ప్రతి గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు అప్పులు తెచ్చి గ్రామాల్లో పనులు నిర్వహిస్తున్నారని తెలిపారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అబద్ధాలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మించిపోయారని వ్యాఖ్యలు చేశారు. ఉత్తమ్ కుమార్ ఏది మాట్లాడినా అబద్ధమే అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో క్రాప్ హాలిడే ప్రకటించిందన్నారు. 65 టీఎంసీల నీటిని ఉపయోగించకుండా చేసింది ఉత్తమ్ అంటూ ఆరోపించారు. నీతి ఆయోగ్ మీటింగ్‌లో ప్రధానిని రేవంత్ రెడ్డి ఎందుకు ప్రశ్నించలేదని అడిగారు. గోదావరి బనకచర్ల కోసం బీఆర్ఎస్ పార్టీ సుప్రీంకోర్టు వెళ్తుందన్నారు. గోదావరి బనకచర్ల మీద బీజేపీ ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. శ్రీశైలం రైడింగ్ ప్రాజెక్టు పనులు నిలిపివేయాలని డిమాండ్ చేశారు. గోదావరి బనకచర్ల ప్రాజెక్టును ఉత్తమ్ కుమార్ రెడ్డి అడ్డుకోవాలన్నారు. కాళేశ్వరం కుప్ప కూలిందని చెప్పే రేవంత్ రెడ్డి గంధమళ్ళకు నీళ్లు ఎక్కడి నుంచి వస్తాయని ప్రశ్నించారు. కాళేశ్వరం కూలిందని కాంగ్రెస్ ప్రభుత్వం గ్లోబల్ ప్రచారం చేస్తోందని మాజీ మంత్రి హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులను స్టే తెచ్చి ఆపిందే బిఆర్ఎస్, కేసీఆర్ అని హరీశ్‌రావు గుర్తు చేశారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి విజయవాడకు పోయి చంద్రబాబును కలిసి బజ్జీలు తిని వచ్చిండు. అప్పటి నుంచి ఏం మాట్లాడటం లేదు. కృష్ణా నది జలాల్లో రాష్ట్ర చరిత్రలో ఎప్పుడు వాడనంత తక్కువ నీళ్లు వాడింది కాంగ్రెస్ ప్రభుత్వం. ఆంధ్రాకు దాసోహం చేసి, ఖమ్మం, నల్లగొండ, మహబూబ్ నగర్‌లో పంటలను ఎండబెట్టింది కాంగ్రెస్. తాత్కాలిక కేటాయింపుల ప్రకారం, 65 టీ-ఎంసీలు తక్కువ వాడిన చేతగాని దద్దమ్మ ప్రభుత్వం. ఆరున్నర లక్ష ఎకరాలకు నీళ్లు ఇవ్వకపోవడమే, పంట ఎండబెట్టడమే. దీనికి సమాధానం చెప్పు, చెంపేలేసుకొని ముక్కు భూమికి రాయి ఉత్తమ్ కుమార్ రెడ్డి అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. కేబినెట్‌లో బనకచర్ల గురించి మాట్లాడేందుకు సమయం లేదా? ఇంతకంటే ముఖ్యమైన అంశం ఇంకోటి ఉంటదా? ఐదు గంటలు కమిషన్లు, పర్సెంటీజీలు, హైకమాండ్‌కు పంపే మూటల గురించి మాట్లాడారా? 400 టీఎంసీల గోదావరి జలాలను అక్రమంగా ఏపీ తరలిస్తుంటే గుడ్లు అప్పగించుకొని చూస్తారా? సుప్రీం కోర్టుకు వెళ్లరా, కేంద్ర మంత్రిని కలవరా, నీతి అయోగ్‌లో సీఎం ఎందుకు మాట్లాడలేదు. ఉత్తమ్ కుమార్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తున్నట్లు హరీశ్‌రావు పేర్కొన్నారు. అపెక్స్ కమిటి అనుమతి లేకుండా, అంతర్ రాష్ట్ర అనుమతి లేకుండా, గోదావరి ట్రిబ్యునల్ అనుమతి లేకుండా ప్రాజెక్టు కడుతుంటే ఎందుకు మౌనం. చంద్రబాబును ఎదురించే దమ్ము సత్తా లేదా, ఎందుకు లాగులు తడుస్తున్నాయి. ఎందుకు సుప్రీం కోర్టుకు వెళ్లరు, ఎందుకు ప్రధానిని ప్రశ్నించరు. గోదావరి బనకచర్ల మీద బిజేపీ నాయకులు, కేంద్ర మంత్రులు ఎందుకు మాట్లాడటం లేదు. రాష్ట్ర ప్రయోజనాలు బిజేపికి పట్టవా? బనకచర్ల ద్వారా తెలంగాణ గోదావరిలో వాటా కోల్పోయే పరిస్థితి? శ్రీశైలం రైట్ బ్యాంక్ కెనాల్ లైనింగ్ పూర్తి అయితే రోజుకు 90వేల క్యూసెక్కుల చొప్పున తరలిస్తారు. బిజేపీ ఎంపీలు, కేంద్ర మంత్రులు కండ్లు తెరవండి. ఏపీ నీటి దోపిడిని అడ్డుకోవాల్సిన కేఆర్ఎంబీ చంద్రబాబు అడుగులకు మడుగులు ఒత్తుతున్నది. శ్రీశైలం రైట్ బ్యాంక్ కెనాల్ లైనింగ్ అక్రమ పనులు ఆపడం లేదు? గోదావరి బనకచర్ల అక్రమ ప్రాజెక్టును ఆపడం లేదని హరీశ్‌రావు ప్రశ్నించారు. గంధమల్ల ప్రాజెక్టు అంటే కాళేశ్వరంలో అంతర్భాగం.కాళేశ్వరం కూలితే గంధమల్లకు గోదావరి జలాలు ఎట్ల వస్తాయి. నువ్వు ఇన్ని రోజులు చేసిన ప్రచారం శుద్ధ తప్పు అని తేటతెల్లమైంది. నువ్వు చేసింది అదంతా గోబెల్స్ ప్రచారం అరని తేలిందన్నారు. మూసీలో గోదావరి నీళ్లు పోస్తా అంటవు, ఎట్ల సాధ్యమైతది రేవంత్ రెడ్డి? అని హరీశ్‌రావు ప్రశ్నించారు.

## కూతురుని వేధించాడని 16 ఏళ్ల బాలుడిని హతమార్చిన అమ్మాయి కుటుంబసభ్యులు..



**అక్షర వేదం/హైదరాబాద్:** కాప్రాలో తన కూతురిని వేధిస్తున్నాడని 16 ఏళ్ల బాలుడు అయాన్ ను, పథకం ప్రకారం ట్రాప్ చేసి మూకుమ్మడిగా దాడి చేసిన అమ్మాయి కుటుంబసభ్యులు తీవ్రంగా గాయపడ్డ బాలుడిని ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందిన అయాన్

## టీ.బీ.ముక్త్ భారత్ అభియాన్, ఆరోగ్య శాఖ అధికారి,డాక్టర్. సిద్దప్ప ఆధ్వర్యంలో ప్రోగ్రామ్



**అక్షర వేదం/జోగులాంబ గద్వాల:** జోగులాంబ గద్వాల జూన్ 06 రామ్ నగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,యందు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి,డాక్టర్.సిద్ధప్ప ఆధ్వర్యంలో ప్రోగ్రామ్ కార్యక్రమం ప్రారంభించడమైనది.ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం,టీ.బీ.లక్షణాలతో బాధపడుతున్న వాళ్లను,ఐరిస్క్ పాపులేషన్ ను, అందులో షుగర్ వాలను,బి.పి.ఉన్న వాళ్లను 60, సంవత్సరాల పై బడిన వాళ్లను టి.బి.ఉన్న వాళ్లను , గతంలో టి.బి.ఉన్న వ్యక్తులను, వారి యొక్క కుటుంబ సభ్యులను, అందరికీ టీ.బీ.టెస్టులను చేయించడం అవుతుంది నేడు 12 మంది ఎక్స్రే రే మరియు 30 మందికి గళ్ళ పరీక్ష చేయించడం అయినది. జిల్లా మొత్తము జరుగుతుంది. టీ.బీ. ప్రోగ్రాం, ఆఫీసర్ డాక్టర్.రాజు మరియు డాక్టర్.మాధుర్య డా. ప్రియాంక,డిప్యూటీ.డెమోమధుసూదన్‌రెడ్డి,ఆరోగ్యసిబ్బంది పాల్గొన్నారు.

## భూ భారతి విప్లవాత్మక మార్పులకు నాంది

### - రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు



**అక్షర వేదం/కోరుట్ల జూన్ 6:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగాతీసుకొచ్చినభూభారతి చట్టం రెవిన్యూ వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు నాంది పలు కుతుందని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీ నియర్ నాయకులుజువ్వడి కృ ష్ణారావు అన్నారు.కోరుట్ల నియో జకవర్గం మెట్ పల్లి మండలం కొం డ్రికర్ల గ్రామంలో జరిగిన భూభారతి అవగాహన సభలో రెవెన్యూ అధి కారులతో కలిసి పాల్గొన్న సంద ర్భంగా మాట్లాడుతూ గతంలో అ ప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం ధరణి చట్టం ద్వారా పేద మధ్యతరగతి రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేసిందని దీన్ని దృష్టిలో ఉంచుకొని శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రైతులకు అన్యాయం జరగకుండా పటిష్టమైన చట్టం తీసుకొస్తామని తన ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటిం చిందని దానికి అనుగుణంగానే రా ష్ట్రంలో భూభారతి చట్టాన్ని తీసు కొని రావడం జరిగింది అని ప్రజలం దరూ దీన్నిఉపయోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావుతో పాటు స్థానిక మాజీ సర్పంచ్ పుల్ల కిష్ట గౌడ్ జగిత్యాల జిల్లా సేవాదళ్ ఉపాధ్యక్షుడు బెజ్జా రపు భూమాచారి, మండల కాంగ్రె స్ పార్టీ అధ్యక్షుడు తీపి రెడ్డి అంజి రె డ్డి ,డాక్టర్ శ్రీనివాస్ మాజీ సర్పం చ్ గడ్డం లింగారెడ్డి తదితరులు పా ల్గొన్నారు

## ఐ.ఐ.టీ.ర్యాంకర్‌ను సన్మానించిన మాజీ కౌన్సిలర్, విష్ణుప్రియ దౌలు

**అక్షర వేదం/జోగులాంబ గద్వాల:** జోగులాంబ గద్వాల జిల్లా,లో నేడు వేణు అపార్ట్మెంట్లోని సంగాల వేణుగోపాల్ రెడ్డి కుమార్తె,సంగాల దీక్షిత,ఇటీవల ఐ.ఐ.టీ.లో ఆల్ ఇండియా 4400,ర్యాంక్ సాధించినందుకు విష్ణుప్రియ దౌలు బృందం సన్మానించడం జరిగింది. భవిష్యత్తులో మంచి స్థానంలో ఉండి మంచి ఉద్యోగం సంపాదించి జిల్లాకు సేవ చేయాలని దీక్షిత,ను ఆశీర్వదించడం జరిగింది.దీక్షిత మంచి ర్యాంక్ సాధించినందుకు వారి కుటుంబ సభ్యులను విష్ణుప్రియ దౌలు అభినందించడం జరిగింది. సీనియర్ నాయకులు మధు,ఎండీ.హనీఫ్,గుంటిపల్లి రాము, శేఖర్,గొల్ల రవి,తదితరులు పాల్గొన్నారు.



## 'రూపారాణి-శివయ్య' దంపతులను ఆశీర్వదించిన డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్

- నూతన వధూవరులను ఆశీర్వదించిన బీసీ జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు



**నాగర్ కర్నూల్, జూన్ 06 (అక్షర వేదం) :** ఈ రోజు నాగర్ కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండలం సల్కారపేట గ్రామానికి చెందిన ద్యాగ మల్లమ్మ మైబుష్ యాదవ్ కూతురు రూపారాణి శివయ్య యాదవ్ ల వివాహం గుడిపల్లిలో జరిగింది. ఈ వివాహ వేడుకకు బీసీ జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ వేడుకల్లో బీసీ జన చైతన్య వేదిక రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు బోయిని మహేష్ యాదవ్, నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు చింతకుంట శ్రీనివాస్ యాదవ్, పలువురు యాదవ సంఘాల, బీసీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జోగులాంబ హాల్ట్‌ను సందర్శించిన బీజేపీ బృందం

- దేశంలో రైల్వే,శరవేగంగా అభివృద్ధి చెందుతుంది: ఎస్.రామచంద్రారెడ్డి



**అక్షర వేదం/జోగులాంబ గద్వాల:** జోగులాంబ గద్వాల జిల్లా ఉండవల్లి మండలం,తక్కశిల గ్రామంలో,నరేంద్ర మోడీ 11ఏళ్ల పాలనలో అభివృద్ధి విజయాలపై భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు,పిడుగు వెంకటేష్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ జోగులాంబ గద్వాల జిల్లా మాజీ అధ్యక్షులు,ఎస్ రామచంద్రారెడ్డి విచ్చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోదీ ప్రభుత్వం అధికారంలో,కి తర్వాత దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి విశేషంగా వృద్ధి చెందిందని,బీజేపీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు,ఆర్థిక,సామాజిక, సాంకేతిక విభాగాలు రెట్టింపు స్థాయిలో దూసుకెళ్తూ,దేశ యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించడం జరిగిందని,వీటికి సంబంధించిన పథకాల గురించి మండలంలోని అన్ని గ్రామాల్లో,ప్రజలకు తెలిజేయాలని మండల నాయకులకు సూచించారు.అన్ని బూతుల్లో ప్రధాన కూడళ్ళలో చర్చలు,రచ్చబండల దగ్గర పథకాలపై అవగాహన కల్పించాలని,వారికి దిశా నిర్దేశం చేశారు.అనంతరం,జోగులాంబ రైల్వే హాల్ట్,ను సందర్శించి వారు మాట్లాడుతూ,దేశంలో రైల్వే శరవేగంగా అభివృద్ధి,జరుగుతుంది అని రైల్వే డబ్లింగ్,విద్యుతీకరణ, వందేభారత్,నూతన రైల్వే మార్గాలు,దేశంలో ఉన్న రైల్వేస్టేషన్స్,ఆధునికరణ ఉదాహరణకు,మన రాష్ట్రంలో ఉన్న సికింద్రాబాద్,చర్ల పల్లి,లాంటి స్టేషన్స్ అంతర్జాతీయ విమానాశ్రయనికి దిటుగా ఆధునికరణ అయినది.ఈ కార్యక్రమంలో,బీజేపీ 2023 ఎమ్మెల్యే అభ్యర్థి రాజ్ గోపాల్, నాగేశ్వర్ రెడ్డి,రాజశేఖర్ శర్మ, ఉపేందర్,గోపి,సుంకన్న,రాజేశ్వర్ రెడ్డి,చందు,రాఘువేంద్ర,సూరి, రంగస్వామి,తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఇథనాయిల్ పరిశ్రమ బాధిత గ్రామాల ప్రజలను ఓదార్చడానికి వెళ్తున్న అఖిల పక్ష నాయకుల అరెస్టు



**అక్షర వేదం/అయిజ/అలంపూర్:** అక్రమ కేసుల్లో బంధింపబడ్డ రైతుల కుటుంబాలను పరామర్శించడానికి వారిని ఓదార్చుడానికి గద్వాల నుండి పెద్ద దన్వాడ గ్రామానికి వెళ్తున్న అఖిల పక్ష,పార్టీల నాయకులను శుక్రవారం అయిజ లో అరెస్టు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇథనాయిల్ పరిశ్రమ ఏర్పాటును ఆపాలని శాంతియుతంగా పోరాడుతున్న రైతులను అక్రమంగా అరెస్టు చేసి జైలుకు పంపిన ప్రభుత్వ తీరు అప్రజాస్వామికం అన్నారు. రైతులపై దాడి,చేసి వారిని గాయాల,పాలు చేసిన పరిశ్రమ యాజమాన్య ప్రైవేటు,వ్యక్తులపై కేసులు ఎందుకు నమోదు చేయలేదని ప్రశ్నించారు. వ్యవసాయానికి అనుకూలమైన సాగుభూములను కార్పొరేట్ శక్తులకు అప్పగించి ప్రశ్నించిన రైతులపై నియంతత్వంతో వ్యవహరిస్తున్న,ప్రభుత్వ విధానాల వ్యతిరేకంగా ప్రజలు ఐక్యం కావాలని అన్నారు.బాధిత కుటుంబాలను పరామర్శించి వారికి ధైర్యం చెప్పడానికి వెళుతున్న అఖిల పక్ష సామాజిక ప్రజా సంఘాల నాయకులను మార్గ మధ్యలోనే అరెస్టు చేయడం దారుణమన్నారు.తక్షణమే ఇథనాల్ పరిశ్రమ అనుమతిని రద్దు చేసి రైతులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేసి వారిని విడుదల చేయాలని,లేని పక్షంలో దీర్ఘ కాల ఉద్యమానికి సిద్ధం అవుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో,బి.ఆర్.ఎస్.రాష్ట్ర నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు సీ.పీ.ఐ.సీ.పీ.ఎం. జిల్లా కార్యదర్శులు ఆంజనేయులు, వెంకటస్వామి,బి.ఆర్.ఎస్.వి.జిల్లా కన్వీనర్ కుర్వ పల్లయ్, రైతాంగ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపాల్ యాదవ్,బహుజన రాజ్య సమితి నాయకులు వాల్మీకి వినోద్ ఉప్పేర్ నరసింహ,దానయ్య సుబాన్,తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు టైలరింగ్,శిక్షణ సర్టిఫికెట్ల పంపిణీ

**అక్షర వేదం/గట్టు/గద్వాల:** గద్వాల నియోజకవర్గం జోగులాంబ గద్వాల జిల్లా బోయలగూడెం జూన్ 06 గట్టు మండలం,బోయలగూడెం గ్రామంలో గత 45 రోజుల క్రితం ఏర్పాటు చేసిన టైలరింగ్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు,శుక్రవారం రాజ్ కుమార్ ఫౌండేషన్ నిర్వాహకురాలు,రత్నకుమారి ఆధ్వర్యంలో సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు, పాఠశాల హెడ్మాస్టర్ శ్రీధర్ రెడ్డి,ఫౌండేషన్ సలహాదారుడు మధు,సూర్యప్రకాష్ ప్రవీణ్,టైలరింగ్ టీచర్ పరిపూర్ణం,రమాదేవి,జంగం వీరేష్,కంసాలి రవి,కుమ్మరి ఆంజనేయులు,కురువ చంద్రప్పపాల్గొన్నారు.



## ఆశీర్వాద ఆటా నూతన ప్రచారకర్తగా ప్రముఖ నటి స్నేహ




**నల్గొండ, జూన్ 06 (అక్షర వేదం) :** భారత దేశపు ప్రముఖ గోధుమ పిండి బ్రాండ్ గా పేరుగాంచిన ఆశీర్వాద్ ఆటా దక్షిణ భారతదేశంలో తమిళనాడు, కర్ణాటక, కేరళ, ఆంధ్రప్రదేశ్ లలో 'క్వాలిటీ సర్టిఫికెట్' ప్రారంభంతో నాణ్యత హామీని పునర్నిర్వచిస్తోందని ఐటీసీ ఫుడ్స్ స్టేపుల్స్, అడ్జసెన్సీస్ అధికారి అనుజ్ కుమార్ రుస్తగి చెప్పారు. నాణ్యత హామీ? పేరుతో నూతన టీవీసీను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆశీర్వాద్ తమ దీర్ఘకాల సంబంధంతో ప్రసిద్ధి చెందిన నటీమణి స్నేహాను తమ బ్రాండ్ అంబాసిడర్ గా పునః పరిచయం చేసిందన్నారు. దక్షిణ భారతదేశం అంతటా చాలా కుటుంబాల్లో సర్వ సాధారణంగా ఉపయోగించే పదార్థం ఆటా కాబట్టి, తమ కుటుంబం కోసం ఉత్తమమైన ఉత్పత్తిని ప్రజలు ఎంపిక చేయడాన్ని నిర్ధారించడానికి సేకరణ నుండి ప్యాకేజింగ్ వరకు వివిధ నాణ్యతా ప్రమాణాలను నెరవేర్చే సరైన ఉత్పత్తిని ఎంచుకోవడం తప్పనిసరి అన్నారు. ఆశీర్వాద్ ఎల్లప్పుడూ తమ వినియోగ దారులకు రాజీలేని నాణ్యతను అందిస్తుందని, కానీ వినియోగదారులకు చాలా ఎంపికలు ఉన్న కారణంగా, ప్రతి ఆశీర్వాద్ సుపీరియర్ ఎంపీ ఆటా ప్యాక్ ఇప్పుడు క్వాలిటీ సర్టిఫికెట్ తో అందజేస్తున్నామని అన్నారు. ఇది తన నాణ్యతా ప్రమాణాల గురించి రాతపూర్వకమైన హామీని, నాణ్యతను నిర్ధారించడానికి రోజూ నిర్వహించే పరీక్షల వివరాలను అందిస్తుందని చెప్పారు. ఆశీర్వాద్ తో, శ్రేష్టతకు హామీ చేకూరడమే కాకుండా భరోసా కూడా ఇవ్వబడుతుందని, గింజ నుండి ఆటా వరకు శ్రేష్టత యొక్క ప్రయాణాన్ని ప్రధానాంశంగా చూపించే పలు అంశాలను సర్టిఫికెట్ తెలియ జేస్తుందన్నారు.గోధుమపిండి స్వచ్ఛత 100 శాతం గోధుమపిండి 0 శాతం మైదా కలిగి ఉండి, పోషకాహార విలువలు, ఫైబర్, ప్రోటీన్ తో ఆశీర్వాద్ వారి 'క్వాలిటీ సర్టిఫికెట్' తెలియచేస్తుందని, ఆశీర్వాద్ సుపీరియర్ ఎంపీఆటా యొక్క ప్రతి ప్యాక్ ఉత్తమమైన పద్ధతులు రూపొందించ బడుతుందని చెప్పారు.

## తెలంగాణ రాష్ట్ర,విద్యా శాఖ ఆదేశాల మేరకు ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం





**అక్షర వేదం/గట్టు/గద్వాల/జూన్ 06:** గద్వాల నియోజకవర్గ జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండల కేంద్రంలో,ఎం.ఈ.ఓ నల్లా రెడ్డి,ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్,బడిబాట కార్యక్రమంలో భాగంగా గ్రామ సభ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి నల్లారెడ్డి మాట్లాడుతూ బడి,ఈడు పిల్లలందరూ బడిలో ఉండాలని,మధ్యలో చదువు మానేసిన విద్యార్థులు ఓపెన్ టెన్త్ /ఓపెన్ ఇంటర్ లాంటి సదావకాశాలను సద్వినియోగపరుచుకోవాలని, విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరుకావాలని కోరారు.తద్వారా మాత్రమే భావనల పట్ల స్పష్టమైన అవగాహన ఏర్పడి, సత్ఫలితాలను సాధించవచ్చునని అందుకు నిదర్శనమే మన పాఠశాల విద్యార్థులు,సాధించిన మార్కులు.అంతే కాకుండా మండల విద్యా ప్రగతికి నిదర్శనంగా ప్రాథమిక పాఠశాల విద్యార్థి సైనిక్ స్కూల్లో ప్రవేశం పొందడం జరిగింది.హై స్కూల్ విద్యార్థి శివమణి రాష్ట్రస్థాయిలో నిర్వహించినటువంటి ఆంగ్ల ప్రతిభా పరీక్షలో పాల్గొని,తన ప్రతిభను కనపరచడం జరిగిందని తెలియజేశారు.అనంతరం బడిబాట ప్రతిజ్ఞ,లో అందరూ పాల్గొని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో,ఎం.ఇ.ఓ.వి.నల్లా రెడ్డి,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్,సత్య కళ,నరసింహులు గౌడ్,పి.ఎస్.హెచ్.ఎం.శశికళ, పి.ఎస్.హెచ్.ఎం.లతా రెడ్డి,గ్రామ పంచాయతీ సెక్రెటరీ,అంగన్వాడి ఆశా కార్యకర్తలు,ఎం.వి.ఎఫ్ బృందం ఉపాధ్యాయులు టి.నరసింహులు మరియు తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఆపరేషన్ కగార్‌ను నిలిపివేసి, మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని డిమాండ్



**అక్షర వేదం/జోగులాంబ గద్వాల:** వామపక్ష,అఖిలపక్ష పార్టీలు,ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో నిరసన ధర్నా మధ్య భారతంలోని హింస ను విడ నాడి మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం,వెంటనే చర్చలు జరుపాలి.ఆపరేషన్ కగార్ ను ఆపవేసే దాకా పోరాడుతాం.బి.ఆర్ ఎస్.రాష్ట్ర నాయకులు నాగర్ దొడ్డి వెంకట రాములు,సీ.పీ.ఐ.జిల్లా కార్యదర్శి బి.ఆంజనేయులు,సీ.పీ.ఏం.జిల్లా కార్యదర్శి వెంకటస్వామి, సి.పి.ఐ.ఎం.ఎల్.న్యూ,డెమోక్రసీ పార్టీ కార్యదర్శి,జమ్మిచెడ్ కార్తీక్, తదితరులు,తెలంగాణ రాష్ట్ర అఖిల పక్ష పార్టీల కమిటీ పిలుపు మేరకు నేడు వివిధ వామపక్ష, అఖిలపక్ష పార్టీలు,ప్రజా సంఘాల, ఆధ్వర్యంలో జోగులాంబ గద్వాల జిల్లాలోని పాత బస్టాండ్ సమీపంలో నిరసన ధర్నాను నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ మధ్య భారతంలోని మావోయిస్టులపై కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్ ను వెంటనే ఆపాలనీ మరియు మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేశారు.అదే విధంగా మధ్య భారతంలో ని కర్రె గుట్ట అడవులు ఆదివాసులు, గిరిజనులను నివసించే ప్రదేశం,అని అంతే కాకుండా ఆ అడవులలో ఉన్న సంపాదన దోచుకోవడానికి కేంద్ర ప్రభుత్వంలోనీ నరేంద్ర మోదీ అక్కడ చేపట్టిన యుద్ధమే ఆపరేషన్ కగార్ అని అన్నారు.ఈ మధ్య భారతంలోని కర్రె గుట్టలలోనీ ఆదివాసులను చంపాలనే ఉద్దేశంతో నరేంద్ర మోడీ కి మావోయిస్టులు అనే పేరు పెట్టి వారిని అక్కడ నుంచి తరిమికొట్టి ఆ కర్రగుట్ట అడవులలో ఉన్న ఖనిజ సంపదను దోచుకొని తన కార్పొరేట్ కంపెనీ మిత్రులయిన ఆదాని, అంబానీల దోచు పెట్టాలని ఉద్దేశంతో అమాయక ప్రజ లైనటువంటి ఆదివాసీలను చంపడం సరికాదని ఆవేదన వ్యక్తం చేశారు.మోడీ యొక్క మిత్రులైనటువంటి ఆదానీ, అంబానీల, యెక్క ఆస్తి పెంచడం కోసం కార్పొరేట్ కంపెనీలతో చేయి కలిపి ఆమాయకమైన ఆదివాసీలను మావోయిస్టులతో పాటు కాల్చి చంపడం ఏమిటని మండిపడ్డారు.కావున వెంటనే ఆపరేషన్ కగార్‌ను కేంద్రం ఆపి,మావోయిస్టులు కోరినట్లు వారితో శాంతి చర్చలు జరపాలని వామ పక్ష, అఖిలపక్ష, ప్రజా సంఘాలు నాయకులు డిమాండ్ చేశారు. సీ.పీ.ఐ. సి.పి.ఎం. బిఆర్ఎస్,కాంగ్రెస్,సిపిఐ ఎంఎల్ న్యు డెమో క్రసీ పార్టీ, పివైఎల్,బి.ఆర్.ఎస్.వి,రైతాంగ సమితి, టి.సి.ఎల్.సి,ఏ.ఐ.కే.ఎస్ రైతు సంఘం, ఏ.ఐ.టీ.యూ.సి.సీ.ఐ టి.యూ,ఏ.ఐ.ఎస్.ఎఫ్,రిక్షా కార్మికులు, హమాలీ సంఘాల కుర్వ పల్లయ్య, జి.గోపాల్,గోపాలరావు, సుభన్,ఫయాజ్, సి.పి.ఐ.ఎం.ఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకుడు బీరెల్లి దానయ్య,బి.ఆర్.ఎస్ వాల్మీకి,సీపీఐ ఆశన్న, ఏఐటీయూసీ నాయకులు రంగన్న, సీ.ఐ.టీ. యు. నాయకుడు నరసింహులు, ఏ.ఐ.ఎస్.ఎఫ్ ప్రవీణ్,ధర్మాన,తిమ్మప్ప,మస్తాన్, చిన్న,రవి,నాయకులు పాల్గొనడం జరిగింది.

# కేంద్ర,రాష్ట్ర,ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ పథకాలను దివ్యాంగులు, పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవాలని జిల్లా కలెక్టర్,ఎమ్మెల్యే

**అక్షర వేదం/గద్వాల ప్రతినిధి/జూన్ 06:** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని జిల్లా కలెక్టర్ ఐ.డీ.ఓ.సీ సమావేశం హాల్ నందు మహిళలు,శిశు,వయోవృద్ధులు, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో,కేంద్ర ప్రభుత్వ సహకారంతో అలిమ్కో సంస్థ ద్వారా జిల్లాలోని 93 మంది దివ్యాంగుల కు రూ.21.27 లక్షలతో 114 పరికరాలను గద్వాల్ శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ చేతుల మీదుగా అందజేశారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, సమాజంలో ప్రతి దివ్యాంగులు అభివృద్ధి చెందడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు.దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం ఎప్పుడూ వినడానికి, పరిష్కరించడానికి సిద్ధంగా ఉంటుందని తెలిపారు.కేంద్ర ప్రభుత్వ,మద్దతు,తో ఆర్టిఫిషియల్ లింబ్స్ మాన్యుఫ్యాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సహకారంతో జిల్లాలోని గట్టు మండలంలో గత సెప్టెంబర్ 28న నిర్వహించిన ప్రత్యేక శిబిరంలో అర్హులైన దివ్యాంగులను గుర్తించి, ఇప్పుడు వారికి అవసరమైన అత్యాధునిక పరికరాలను అందజేస్తున్నట్లు తెలిపారు. దివ్యాంగుల సంక్షేమం కోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో పథకాలను అమలు చేస్తున్నాయని అందులో భాగంగా ప్రతి దివ్యాంగుడు, యూ.డీ.ఐ.డీ.కార్డ్ పొందడం ద్వారా దేశంలో ఎక్కడైనా ఆయా సదుపాయాలు పొందగలరని అన్నారు.ప్రభుత్వం ద్వారా రూ.4000 పింఛన్, ఉద్యోగాల్లో 4%రిజర్వేషన్,ఆర్థిక సహాయ సబ్సిడీలు వంటి అనేక పథకాలు అమలులో ఉన్నాయని వివరించారు. త్రైసైకిళ్లు 28,బ్యాటరీతో నడిచే త్రైసైకిళ్లు 35,వీల్



చైర్లు 7,వాకింగ్ స్టిక్స్ 8,క్రచెస్ 4,బీటీఈ డిజిటల్ హెయిరింగ్ ఎయిడ్స్ (జింక్ ఎయిర్ బ్యాటరీస్‌తో)16,టీఎల్ యం కిట్లు 12,సుగమ్య కేన్ 2,స్క్రీన్ రీడర్‌తో కూడిన స్మార్ట్‌ఫోన్‌లు 2,పంపిణీ మొత్తం 114 పరికరాలు చేయడం జరిగిందని తెలిపారు.మీరు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం ఎల్లప్పుడూ ఉంటుందని స్పష్టం చేశారు.ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను సద్వినియోగం చేసుకుంటూ ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలాని సూచించారు.గద్వాల్ ఎమ్మెల్యే మాట్లాడుతూ,దివ్యాంగుల కోసం కేంద్ర,రాష్ట్ర,ప్రభుత్వాలు కలిసి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాయని తెలిపారు.కేంద్ర ప్రభుత్వ సహకారంతో అలిమ్కో సంస్థ ద్వారా గట్టు,కెటిదొడ్డి మండల పరిధిలోని వివిధ గ్రామానికి చెందిన దివ్యాంగుల కు త్రైసైకిళ్లు,బ్యాటరీ త్రైసైకిళ్లు,వీల్ చైర్లు,అవసరమైన



ఇతర పరికరాలను పంపిణీ చేస్తునట్లు తెలిపారు.దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుందని తెలిపారు.జిల్లాలో 93 మంది దివ్యాంగులకు రూ.21.27 లక్షల విలువైన 114 పరికరాలను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.ప్రతి ఒక్క దివ్యాంగుల కు అందించిన పరికరాలను సమర్థవంతంగా ఉపయోగించాలని అన్నారు.భవిష్యత్తులో మరిన్ని అందిరికీ అవకాశాలు అందించేందుకు ప్రభుత్వంతో కలిసి కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ,నర్సింగ రావు,జిల్లా సంక్షేమ అధికారి సునంద,ఆల్మికో ప్రతినిధి సునీత దాస్,జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి,పటేల్ ప్రభాకర్ రెడ్డి,మాజీ ఎంపీపీ విజయ్,మాజీ జెడ్పీటిసి రాజశేఖర్,మాజీ వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు,దివ్యాంగులు,తదితరులు పాల్గొన్నారు.



## పలు శుభకార్యాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి

**అక్షరవేదం/వనపర్తి/జూన్ 06:** పద్మావతి గార్డెన్ లో వీపనగండ్లకి చెందిన నరసింహారెడ్డి వనపర్తి జిల్లా నమస్తే తెలంగాణ స్టాపర్, మాజీ సర్పంచ్ కుమారుడు చందన్ కుమార్ రెడ్డి, శ్రీ హరిత వివాహ రిసెప్షన్ కి హాజరైన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. బిఆర్ఎస్ నాయకులు కట్ట శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కే,మాణిక్యం, సింగల్ విండో అధ్యక్షుడు రఘు వర్ధన్ రెడ్డి, పరంజ్యోతి, డేగ మహేశ్వర్ రెడ్డి, చిట్యాల రాము, టీఎన్,ఎల్లారెడ్డి, బలిదుపల్లి అంజి మంద రాము, అనుపటి రాము తదితరులు పాల్గొన్నారు

## పదోన్నతి శుభాకాంక్షలు తెలియజేసిన మేకల సాగర్



**అక్షర వేదం/కోరుట్ల జూన్ 6:** మాల జాతి ముద్దుబిడ్డ గోరు మంతుల సుభాష్ హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొందిన శుభసందర్భంగా గోరుమంతుల శుభాష్ కు మెట్ పల్లి పట్టణ మాల సం ఘం ఉపాధ్యక్షులు మేకల సాగర్ పదోన్నతి శుభాకాంక్షలు తెలియజేస్తు భవి ష్యత్తులో మరిన్ని పదోన్నతులు పొందా లని కోరుకోవడం జరిగింది

## మాచర్ల గ్రామంలో కిశోర బాలికలకు అవగాహన సదస్సు



**అక్షర వేదం/గట్టు/గద్వాల జూన్,6:** గద్వాల నియోజకవర్గ జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండల పరిధిలోని మాచర్ల గ్రామంలో శుక్రవారం,వి.ఏ.ఓ.ప్రకాష్ ఆధ్వర్యంలో కిశోర బాలికలకు అవగాహన సదస్సు నిర్వహించారు గ్రామంలో,14 నుంచి 18 సంవత్సరాల వయసు గల పిల్లలు కొత్త సంఘంగా ఏర్పడి సంఘానికి నామకరణం,చేసుకొని సంఘంలో బాలికలు,ఎదగాల్సిన అంశాలు వివరించారు.ఈ సందర్భంగా శారీరక వ్యాయామం,అంటే ఏమిటి,శారీరక శ్రమ యొక్క ప్రాముఖ్యత,జీవితంలో క్రీడలు మరియు ఆటల పాత్ర,సవాళ్లు అపోహలు,రోజువారీ శారీరక శ్రమ కోసం చిట్కాలు,కౌమార, దశలో ఉన్న వారి కోసం కీలక సందేశంప్రతి నెల చర్చించుకోవాల్సి అంశాలు తెలిపారు.అందరూ కిశోర బాలికల సంఘం ఏర్పడాలని సూచించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మహిళా సంఘం అధ్యక్షురాలు మహేశ్వరి, అంగన్వాడి టీచర్లు నారాయణమ్మ, నాగవేణి,తదితరులు పాల్గొన్నారు

## అత్యవసర సమయంలో రక్తదానం చేసిన ఇంద్రసేన యూత్ సభ్యుడు





**అక్షర వేదం/కోరుట్ల జూన్ 6:** మెట్ పల్లి పట్టణంలోని కేశవ హా స్పిటల్ లో చికిత్స పొందుతున్న లక్ష్మీ అను మహిళకు అత్యవసర చికిత్స నిమిత్తం ఎ పాజిటివ్ రక్తం అవసరం అని పేషెంట్ కుటుంబ స భ్యులు డోనర్ కోసం వెతుకుతూ పోలీస్ ఇంటలిజెన్స్ లో విధులు ని ర్వహిస్తున్న కోయల్కర్ రమేష్, ర క్తదాతల అనుసంధాన కర్త ఎను గందుల ఉదయ్ కుమార్ ని సంప్రదించగా ఇంద్రసేన యూత్ సభ్యుడు,మెట్పల్లి మున్సిపల్ లో కార్మికుడిగా విధులు నిర్వహిస్తున్న బురం భాను చందర్ కి సమాచా రం తెలుపగ భాను చందర్ వెంటనే స్పందించి బ్లడ్ బ్యాంక్ కి వెళ్లి రక్తం ఇవ్వడం జరిగింది.సామాజిక సేవ లో ఎల్లప్పుడు ముందుండే భాను చందర్ ఏ సమయంలో అయిన ఎంత దూరం అయిన రక్తం అవస రం అని సమాచారం తెలపగానే వెంటనే స్పందించి ఇప్పటికి 18 సా ర్లు రక్తదానం చేసి యువతకు ఆద ర్శంగా నిలుస్తున్న భాను చందర్ ని బ్లడ్ బ్యాంక్ సిబ్బంది,ఇంద్ర సేన యూత్ సభ్యులు,రక్తదాతల అను సంధాన కర్త ఉదయ్ కుమార్, కో యల్కర్ రమేష్,మున్సిపల్ సిబ్బం ది, పేషెంట్ బంధువులు, స్నేహితు లు అభినందించారు.

## డబ్బా ప్రభుత్వ పాఠశాలలో బడిబాట కార్యక్రమం



**అక్షర వేదం/కోరుట్ల జూన్ 6:**జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం డబ్బ ప్రభుత్వ పాఠశాల ఆధ్వర్యంలోగ్రామ సభ కార్యక్రమం గ్రామ పంచాయతీ దగ్గర జరిగింది. ఈ కార్యక్రమం లో డబ్బ ప్రభుత్వ పాఠశాల లో బడి బాట –బడి లో అన్ని సౌకర్యాలు ఉన్నాయని గ్రా మ పిల్లలు డబ్బ ప్రభుత్వ పాఠశాల లో చేరాలని ఈ సందర్భంగా బం డాలింగాపూర్ గ్రామ వాస్తవ్యులు, సామాజిక సేవా తత్ పరులు ఇట్టే డి ప్రతాప రెడ్డి వారి తల్లి –దండ్రుల కీర్తి శేషులు ఇట్టేడి రాములు –హ న్మక్క జ్ఞాపకార్థం డబ్బ ప్రభుత్వ పా ఠశాల పిల్లలకు టై –బెల్టు లు ఉచి తంగా అందజేశారు ఈ కార్యక్రమం లో యం. పి. యూ. ఎస్. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు తనుగుల రమేష్,అమ్మ ఆదర్శ పాఠశాల చై ర్మన్ లింగంపల్లి లక్ష్మి, ముఖ్య అ ధితులు గా డబ్బ సెక్రటరీ రాంపెల్లి రవళి,తాజీ మాజీ సర్పంచ్ లింగం పల్లి గంగాధర్,మాజీ సర్పంచ్ పు ప్పాల నర్సయ్య,తాజా మాజీ ఎం. పి. టీ. సి దేశెట్టి శాంత –జీవన్,వి. డి. సి.చైర్మన్ లు జనా శంకర్, తెలు నరేష్, మహిళా సంఘ అధ్యక్షులు చామంతి,మేరీ,ఉపాధ్యాయులు మండలోజు అశోక్, అల్లకట్టు సత్య నారాయణ,చిలుముల రాజేష్, ఆ డెపు నరేష్,అల్లాడి హరి ప్రసాద్, బొల్లు శంకర్,రాంపెల్లి శివ కుమార్, వేముల నర్సయ్య, అంగన్వాడీ టీ చర్ గంగా మణి, తల్లి తండ్రీలు, వి ద్యార్థులు పాల్గొన్నారు

## ఘనంగా ఏనుగు సుదర్శన్ రెడ్డి జన్మదిన వేడుక

- పలువురు సీనియర్ నేతలు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు
- ప్రభుత్వ ఆసుపత్రిలో పాలు పండ్లు బిస్కెట్లు పంపిణీ





**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజ్గిరి, ఘట్కేసర్, ఔషపూర్,జూన్ 06:** బిజెపి మేడ్చల్ నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని ఆయన నివాసంలో ఉదయం నుండి సాయంత్రం వరకు వెల్లువలా తరలివచ్చిన అభిమానులు,కార్యకర్తలు శుభాకాంక్షల వెల్లవతో కోలాహలంగా సాగింది.నియోజకవర్గంలోని పలువురు మున్సిపాలిటీల అధ్యక్షులు సీనియర్ నేతలు ఆయనను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.వైఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘట్కేసర్ ప్రభుత్వ ఆసుపత్రిలో పాలు పండ్లు బిస్కెట్ ప్యాకెట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మేడ్చల్ నియోజకవర్గ పరిధిలో ఒక విలక్షణమైన నేతగా సుదర్శన్ రెడ్డి అని వైయస్సార్ ఫౌండేషన్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారని పలువురు నేతలు కొనియాడారు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారు అని అన్నారు.

## భూభారతి చట్టానికి ప్రజలలో అవగాహన పెంచాలన్న లక్ష్యంతో రెవెన్యూ సదస్సులు

- బిజ్జరం గ్రామాన్ని సందర్శించిన రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ అలివేలు

**అక్షర వేదం, మల్దకల్ ప్రతినిధిజూన్ 6:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని బిజ్జరం మరియు నాగర్ దొడ్డి గ్రామాలలో గురువారం జరిగిన భూభారతి రెవెన్యూ అవగాహన సదస్సులు ప్రజల్లో మంచి స్పందన కలిగించాయి. ఈ కార్యక్రమంలో మల్దకల్ డిప్యూటీ తహసిల్దార్ శ్రీమతి ఝాన్సీ రాణి, సీనియర్ అసిస్టెంట్ కరీం, ఇతర రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామాన్ని సందర్శించిన రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ అలివేలుగారు రైతులతో ముఖాముఖి మాట్లాడి, వారి భూసంబంధిత సమస్యలను ఆవగాహనతో పరిశీలించారు. రైతుల హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, భూభారతి చట్టం ద్వారా రైతులకు వారి భూములపై సంపూర్ణ హక్కులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.డిప్యూటీ తహసిల్దార్ మాట్లాడుతూ:రైతుల భూములు ప్రభుత్వ రికార్డుల్లో ఖచ్చితంగా నమోదు కావడం, రిజిస్ట్రేషన్ సమయంలో వివాదాలు తలెత్తకూడదన్నదే ప్రభుత్వ ఉద్దేశం. అందుకోసమే భూభారతి చట్టాన్ని అమలుచేస్తున్నాం.సదస్సులో పాల్గొన్న అధికారులూ రైతులకు చట్టంలోని ముఖ్యాంశాలను వివరించి, వారికి కలిగిన సందేహాలను నివృత్తి చేశారు. ప్రస్తుతం బిజ్జరం మరియు నాగర్ దొడ్డి గ్రామాలలో పైలెట్ ప్రాజెక్టుగా సదస్సులు ప్రారంభమయ్యాయని, జూన్ 3 నుంచి 20వ తేదీ వరకు మండలంలోని ప్రతిరోజూ రెండు గ్రామాల్లో ఇటువంటి అవగాహన సదస్సులు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు.



## ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ పంపిణీ



**అక్షర వేదం/జైపూర్ 06:** మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం లోని ముదికుంట గ్రామ శివారు లో అటవీ అభివృద్ధి సంస్థ కు చెందిన నీలగిరి ప్లాంటేషన్ లో పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీలకు శుక్రవారం మజ్జిగ పంపిణీ చేశారు. ఈ ప్లాంటేషన్ లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద కందకాలు తవ్వుతున్న కూలీలకు ఈ మజ్జిగ బాక్స్ లను అటవీ అభివృద్ధి సంస్థ డివిజనల్ మేనేజర్ శ్రీశ్రావణి అందజేశారు. అనంతరం ఈ ఉపాధి హామీ పనులను పరిశీలించారు. అటవీ అభివృద్ధి సంస్థ మంచిర్యాల ప్లాంటేషన్ మేనేజర్ గోగు సురేష్ కుమార్, వాచర్ శంకర్, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## వివాహ రిసెప్షన్ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే



**అక్షర వేదం/వనపర్తి/జూన్ 06:** వనపర్తి మండలం, పెద్దగూడెం తండాలో శత్రు నాయక్ కుమారుడు అశోక్, లక్ష్మి సౌభాగ్యవతి శిరీష వారి వివాహ రిసెప్షన్ పెద్దగూడెం తండాలో ఘనంగా జరిగింది. వివాహ రిసెప్షన్ కు మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్ రెడ్డి హాజరై నూతన వధూవరులను అక్షిం తలు వేసి ఆశీర్వదించారు వారికి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. వనపర్తి మాజీ జడ్పిటిసి సభ్యులు ధర్మానాయక్ , నాయకులు కృష్ణా నాయక్ , మున్సిపల్ మాజీ కౌన్సిలర్ ఉంగ్లం తిరుమల్ , కొత్తకోట బాలయ్య నాయుడు , విద్యార్థి నాయకులు అమరేందర్ తదితరులు పాల్గొన్నారు.



## పోరాట యోధుడికి ఘన నివాళి

**అక్షర వేదం/మంథని:జూన్ 6:** తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు ధ్యేయంగా మంథని ప్రాంతంలో అలుపెరుగని పోరాటం చేసి తెలంగాణ ఉద్యమాన్ని మంథని ప్రాంతంలో ఉవ్వెత్తున లేపి,అనేక పోరాటాలు చేసి కేసులపాలై చివరికి తన ఆకాంక్ష అయిన ప్రత్యేక రాష్ట్రం కోసం అమరుడైనటువంటి పేదింటి వైశ్య బిడ్డ గుండా నాగరాజు 12వ వర్ధంతిని శుక్రవారం రోజున మంథని పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఎల్లంకి వంశీధర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నల్మాస్ ప్రభాకర్,వారి కుటుంబ సభ్యులు పట్టణంలోని అధిక సంఖ్యలో వైశ్యులు పాల్గొన్నారు

## గురుకుల బాలుర కళాశాలలో దరఖాస్తులా స్వీకరణ



**అక్షర వేదం/కాటారం, మే 6:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలో గల, గిరిజన గురుకుల బాలుర కళాశాల యందు ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో, మిగిలిన సీట్లలో ప్రవేశం కొరకు కౌన్సెలింగ్ 07-06-2025 నుండి, 16-06-2025 వరకు నిర్వహించబడును. బైపీసీ ప్రథమ సంవత్సరంలో 30 సీట్లు, ఎంపీసీ ప్రథమ సంవత్సరంలో 30 సీట్లకు అర్హత గల గిరిజన(ఎస్ టి) విద్యార్థులు హాజరు కావాలని,ఆసక్తి గల గిరిజన విద్యార్థులు ఎస్ఎస్సి మెమో,కులం,ఆదాయం, టీసీ, ఆధార్,నాలుగు పాస్పోర్ట్ ఫొటోస్ నాలుగు సెట్ల జీరాక్స్ పత్రాలతో సంప్రదించి ఈ సదావకాశం, వినియోగించుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ హెచ్ రాజేందర్ తెలియజేశారు. సంప్రదించవలసిన నెంబర్ 9490957308

## భూభారతి సదస్సులో అధికారులను చెప్పుతో కొట్టిన రైతులు



**అక్షర వేదం/బెల్లంపల్లి మే 06:** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గం చంద్రవెల్లి లో నిర్వహించిన భూభారతి సదస్సులో భూ వివాదం విషయంలో గొడవకు దిగిన రాజు, రమేష్ అనే ఇద్దరు రైతులు అడ్డుకునేందుకు ప్రయత్నించిన అధికారులపై చెప్పులతో దాడి చేసిన ఇరు వర్గాలు

## టేకుమట్ల గ్రామ ప్రజల సహకారంతో సీసీ కెమెరాలు

**అక్షర వేదం/జైపూర్ మే 06:** మంచిర్యాల జిల్లా జైపూర్ పోలీసు వారి ఆధ్వర్యంలో టేకుమట్ల గ్రామ ప్రజల సహకారంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ.సి.పి వెంకటేశ్వర్లు గారు సి.ఐ వేణు చందర్ గారు ఎస్.ఐ శ్రీధర్ గారు అలాగే గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# భవిష్యత్ భద్రత కొరకే ఇన్సూరెన్సులు

**• ఇ - శ్రమ్ కార్డు ఇన్సూరెన్స్ ఎంతో ఉపయోగం • ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు బూరం సంజీవ్, మహమ్మద్ అజీమ్**

**అక్షర వేదం/కోరుట్ల జూన్ 6:** భవిష్యత్ భద్రత కొరకే ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో విలేకరులందరికీ ఇన్సూ రెన్సులు చేయించినట్లు టీయూడ బ్ల్యూజే(ఐజేయు) ప్రింట్ మీడియా మెట్ పల్లి అధ్యక్ష కార్యదర్శులు బూరం సంజీవ్, మహమ్మద్ అజీ మ్ లు తెలిపారు.ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు బూరం సంజీవ్,మహమ్మద్ అజీమ్ లు మాట్లా డుతూ ఇ-శ్రమ్ కార్డ్ చాలా ఉప యోగం,దేశంలో అధిక శాతం మం ది భవన నిర్మాణం వంటి అసంఘ టిత రంగాల్లో పనిచేస్తున్నారు. వీరి కి పి ఎఫ్ ఇన్సూరెన్స్ వంటి సౌక ర్యాలు ఉండవు ఏళ్ల తరబడి అదే పనిచేస్తున్నా



గ్రాడ్యుటీ అంటేనే తె లియదు.ఇటువంటి శ్రమ జీవుల భవిష్యత్ భద్రత కోసం, వృద్ధాప్యం లో ఎదురయ్యే ఆర్థిక సవాళ్లను అధికగమించేందుకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకమే ఈ ఇ- శ్రమ్ కార్డ్ అని అన్నారు.దీనిద్వారా కార్మికులు దురదృష్టవశాత్తు ప్రమా దానికి లోనై పాక్షిక వికలాంగులుగా మారితే లక్ష, మరణం సంభవిస్తే 2 లక్షల వరకు బీమా లభిస్తుంది అని అన్నారు.కేవలం ఇన్యూరెన్స్ మా త్రమే కాకుండా వారి పిల్లలకు ఉచి త సైకిళ్లు,పనిముట్లు, కుట్టు మిష న్లు వంటి ఇతర ఆర్థిక సహాయాలు ఈ పథకం కిందఅందుకోవచ్చు అనికార్మిక శాఖ నిర్వహిస్తున్న ఈ పథకంలో చేరేందుకు 16 నుంచి 59 ఏళ్ల వయస్సున్న వ్యక్తులు అ ర్హులు కాబట్టి టీయూడబ్ల్యూజేఐజే యు ప్రింట్ మీడియా సభ్యులంద రికీ ఇన్సూరెన్స్ చేయించడం జరి గింది అని అన్నారు.ఈ కార్యక్రమం లోఅధ్యక్షుడు బూరం సంజీవ్, జ నరల్ సెక్రెటరీ మహమ్మద్ అజీమ్, గౌరవ అధ్యక్షుడు మాసుల ప్రవీణ్, ఉపాధ్యక్షులు జంగం విజయ్, సా జిద్ పాషా, గౌరవ సలహాదారులు దాసం కిషన్ ,క్యాషియర్ మక్సూ ద్, జాయింట్ సెక్రెటరీ పుంద్ర శశి కాంత్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎం డి సమీయుద్దీన్,కార్యవర్గ సభ్యు లు పొనగాని మహేందర్, కుర్ర రాజేందర్ ,యానం రాకేష్ ,రఫీ ఉల్లా, సోహెల్ , హైమద్, ముత్యాల రమే ష్ ,బాసెట్టి హరీష్ ,విజయసాగర్, సభ్యులు బొల్లం రాజు,ఆదిల్ పా షా,ఏసవిని గణేష్ ఎండి అభిద్ పాల్గొన్నారు.

## వివేక్ - సరోజన పెళ్ళి రోజు సందర్భంగా చిన్నారులకు పౌష్టికాహారం పంపిణీ, అన్నదానం



**అక్షరవేదం/గోదావరిఖని: జూన్ 06:** చెన్నూర్ ఎమ్మెల్యే, మాజీ ఎంపి వివేక్ వెంకటస్వామి - సరోజన దంపతుల పెళ్ళి రోజును పురస్కరించుకుని శుక్రవారం గోదావరిఖనిలోని అమ్మపరివార్ అనాథ పిల్లల ఆశ్రమంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాథ పిల్లలకు పండ్లు, బ్రెడ్, బిస్కెట్స్, స్వీట్స్, పౌష్టికాహారాన్ని అందించడంతో పాటు అన్నదానం చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కామ విజయ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీనియర్ నాయకులు పి.మల్లికార్జున్ హాజరై కేక్ కట్ చేసి వివేక్, సరోజనలకు వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిప్పారపు మధు, కోరం నరేందర్ రెడ్డి, రఫిక్, ముచ్చకుర్తి మహేష్, సర్దార్, అఖిల్, చారి, దినేష్, శ్రీనివాస్, విజయ్, రాజు, కళ్యాణ్, కుమార్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. అలాగే రామగుండం పట్టణంలోని తబితా ఆనాథ పిల్లల ఆశ్రమంలో దక్షిణ మధ్య రైల్వే యూజర్స్ కమిటి మెంబర్ అనుమాస శ్రీనివాస్ ఆధ్వర్యంలో పండ్ల పంపిణీ, అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో రమేష్, మధు, జేమ్స్, ఇష్తకార్ అహ్మద్, తదితరులు పాల్గోన్నారు.

## సింగరేణి యాజమాన్యానికి ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్‌కి ఏఛ్ఎస్ఎం రాష్ట్ర అధ్యక్షులు రియాజ్ అహ్మద్ హెచ్చరిక



**అక్షర వేదం/జైపూర్ మే 06:** సింగరేణిలో సీబీస్ఇ ఎడ్యుకేషన్ కు చైర్మన్ గారు నిర్ణయం తీసుకోవడం జరిగింది. ప్రతి ఏరియాలో ఒక సీబీఎస్ఈ స్కూల్ ఏర్పాటు చేయాలని ఏఛ్ ఎం స్ కోరుతుంది. కొన్ని ఏరియా లో సీబీఎస్ఈ పాఠశాలలో ఎడ్యుకేషన్ మొదలు కాకముందే దందాలు మొదలుపెట్టిన చోటా మోటా లీడర్లు. సింగరేణి యాజమాన్యం కార్మికుల పిల్లలకు కాంట్రాక్ట్ కార్మికుల పిల్లలకు పూర్తిగా ఎడ్యుకేషన్ అంతే విధంగా చూడాలి. పైరవీకారులకు మీరు సహకరిస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరిస్తున్నాం. 100% సింగరేణి కార్మికుల పిల్లలకు కాంట్రాక్ట్ కార్మికుల పిల్లలకు ఇయ్యాలి అని హెచ్ఎంఎస్ కోరింది యాజమాన్యం 80% ఇస్తామని ఒప్పుకోవడం జరిగింది. 20% రికమండేషన్ కు అంటే ఎలా. పిడిఎఫ్ వాళ్లకి ఇవ్వాలి కానీ ఎమ్మెల్యేలకు ఎంపీలకు రికమండేషన్స్ ఇస్తే ఎలా. ప్రాజెక్ట్ ఎఫెక్టెడ్ విలేజెస్ వాళ్లకు ఇవ్వచ్చు ఈ పైరవీకారులకు అడ్డగా మారితే మాత్రం చూస్తూ ఊరుకోమని హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు రియాజ్ అహ్మద్ డిమాండ్ చేశారు. కార్మికుల పిల్లలకు క్వాలిటీ ఎడ్యుకేషన్ చేయాలని ఆయన కోరారు.

# లైబ్రరీలో రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ట ఉత్సవం..

**• హాజరైన చైర్మన్ లైబ్రరీ ఉద్యోగులు..**



**అక్షర వేదం,హైదరాబాద్:** చిక్కడపల్లి సిటీ సెంటర్ లైబ్రరీ ఆవరణలో రేణుక ఎల్లమ్మ ఆలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ట ఉత్సవం శుక్రవారం కనుల పండుగగా నిర్వహించారు. వేద పండితులు కిషోర్ నేతృతంలో 9 మంది పండితులు మండప పునః పూజలు కళాహోమాలు, స్పర్శ హోమాలు, అంగ హోమాలు, మహా పూర్ణాహుతి, కుంబాభిషేకం, మహాకుంభం, అమ్మవారి దర్శనం, మండప ఉద్వాసన, వేద ఆశీర్వచనం, పండిత సత్కారం తదితర కార్యక్రమాలను వేద పండితులు నిర్వహిం చారు. లైబ్రరీ చైర్మన్ కేశిరెడ్డి ఉపేందర్ రెడ్డి, కార్యదర్శి పొట్లూరు పద్మజ, ఉద్యోగ సంఘం నాయ కులు బొల్లం మహేందర్, అవినాష్ రావు, వెంకటేష్ యాదవ్, శ్రీకాంత్ యాదవ్, చంద్రకళ, సుబ్బల క్ష్మి, వెంకటేశ్వర్ రెడ్డి, యాదమ్మ తోపాటు రిటైర్డ్ ఉద్యోగులు చంద్రయ్య, దేవేందర్ పాల్గొన్నారు.

# కార్మిక పోరాటయోధుడు మునీర్

**• గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో సంస్మరణ సభ**



**అక్షరవేదం/గోదావరిఖని: జూన్06:** ప్రజా పోరాట యోధుడు, కార్మిక సమస్యలపై అలుపెరుగని ఉద్యమం కొనసాగించిన గొప్ప వ్యక్తి మునీర్ అని పలువురు వక్తలు కొనియాడారు. సామాజిక ఉద్యమకారుడు, సీనియర్ జర్నలిస్ట్ మునీర్ సంస్మరణ సభను శుక్రవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో ఘనంగా నిర్వహించారు. ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఆర్జీవన్ జిఎం లలిత్ కుమార్ తో పాటు వివిధ పక్షాల ప్రతినిధులు హాజరై మునీర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. మునీర్తో పాటు అనారోగ్యంతో ఇటీవల అకాల మరణం పొందిన ప్రెస్ క్లబ్ సభ్యులు సిరిశెట్టి చిరంజీవి, చాతబోయిన శ్రీనివాస్ ల ఆత్మశాంతికై శ్రద్ధాంజలి ఘటించారు. తదనంతరం ప్రారంభమైన సంస్మరణ సభలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పూదరి కుమార్, ఐజేయు జాతీయ కౌన్సిల్ సభ్యులు ఎం.వంశీ, సీనియర్ జర్నలిస్టు ఎస్.కుమార్, మాదాసు రామ్మూర్తి, కార్మిక సంఘాల నాయకులు కే. స్వామి, తుమ్మల రాజారెడ్డి, మిర్యాల రాజిరెడ్డి, రియాజ్ అహ్మద్, కేంగెర్ల మల్లయ్య, కే.విశ్వనాథ్, ఐ.కృష్ణ, రాములు, తోకల రమేష్, కాంగ్రెస్ నాయకులు దీటి బాలరాజు, సీపీఐ నాయకులు గౌతమ్ గోవర్ధన్, సిపిఎం కార్యదర్శి మహేశ్వరి, మునీర్ సోదరుడు సంధాని మాట్లాడుతూ అమర జీవి మునీర్తో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమం సహా సామాజిక సమస్యలపై ఆయన పోరాడిన తీరు స్ఫూర్తిదాయకమని కొనియాడారు. మునీర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి పందిళ్ళ శ్యాంసుందర్ స్వాగతోపన్యాసంతో ప్రారంభమైన వివిధ పార్టీలు, సంఘాల నాయకులు నిమ్మకాయల ఏడుకొండలు, కొండ కుమార్, ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ బాధ్యులు బైరం సతీష్, కెఎస్ వాసు, మాదాసు శ్రీనివాస్, జక్కం సత్యనారాయణ, దబ్బెట శంకర్, మయూర్, జెవి రాజు, కళాకారులు లక్ష్మీనారాయణ, దయా నర్సింగ్, జనగామ రాజనర్సు, ఎజ్జ.రాజయ్య పాల్గోన్నారు.

# బొగ్గు నాణ్యత పెంపుదలకు చర్యలు..!

**• జి13 గ్రేడ్ బొగ్గు సరఫరాకు అన్ని ఏరియాలలో చర్యలకు సంస్థ డైరెక్టర్ల ఆదేశం..!**

**అక్షరవేదం/గోదావరిఖని: జూన్06:** సింగరేణి సంస్థ ఉత్పత్తి చేస్తున్న బొగ్గు లో జి15 గ్రేడ్ బొగ్గును థర్మల్ విద్యుత్ కేంద్రాల వారు స్వీకరించడానికి ఆసక్తి చూపడం లేదని, కనుక అన్ని ఏరియాలలో జి 13 గ్రేడు బొగ్గును సంసిద్ధం చేసి రవాణా చేయాలని సంస్థ డైరెక్టర్లు ఆదేశించారు. శనివారం నుంచి దీనిని కార్యాచరణలో పెట్టాలని స్పష్టం చేశారు. శుక్రవారం బొగ్గు నాణ్యత పెంపుదలపై అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లు, క్వాలిటీ విభాగం జీఎంలు, ఇతర అధికారులతో సంస్థ డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్.వి.సూర్యనారాయణ, డైరెక్టర్ ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్, పర్సనల్ కె.వెంకటేశ్వర్లు, ఈడి కోల్ మూమెంట్ ఎస్.డి.ఎం.సుభాని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. తక్కువ గ్రేడ్ గల బొగ్గును స్వీకరించడానికి వినియోగదారులు ముందుకు రాకపోవడం వల్ల కంపెనీకి అపార నష్టం జరిగే ప్రమాదం ఉందని, దీనిని నివారించడం కోసం జి13 గ్రేడ్ వచ్చే విధంగా ఏరియాలలో తక్షణమే తగు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జి13 గ్రేడు బొగ్గుకు థర్మల్ విద్యుత్ కేంద్రాల నుండి డిమాండ్ ఉన్నందున దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ బొగ్గు నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలని పదేపదే సమావేశాల్లో కోరుతున్నారని, నాణ్యతలేని బొగ్గు వల్ల ప్రయోజనం లేదని వివరిస్తున్నారని, కనుక నాణ్యత ప్రమాణాల పెంపుదలకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఆదేశించారు. ఆర్జీ-1 ఏరియాలో జీ-8 గ్రేడ్ కొనసాగేలా, అలాగే ఆర్జీ-2 ఏరియాలో జీ-11 గ్రేడ్ కొనసాగించేలా ఆదేశాలు జారీ చేశారు. నాణ్యత ప్రమాణాల కొరత వల్ల వినియోగదారుల నుంచి వస్తున్న ఫిర్యాదులపై కూడా సమీక్షించారు. ఇంధన సరఫరా ఒప్పందం ప్రకారం కంపెనీ ఇస్తామని ఒప్పుకున్న గ్రేడు బొగ్గును ఇవ్వనట్లయితే నష్టపరిహారం కూడా చెల్లించాల్సిన పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. బొగ్గు రవాణాకు సంబంధించిన సమస్యల పై చర్చించి తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు.



# సొంతింటి కలను సాకారం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం

- అవినీతికి తావు లేకుండా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక జరిగింది...
- రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలో జరగని విధంగా వర్ధన్నపేట నియోజకవర్గంలో 90 శాతం ఇండ్ల నిర్మాణాలు
- అర్హులైన ప్రతి ఒక్కరికి దశలవారీగా ఇందిరమ్మ ఇల్లు కేటాయిస్తాం





**అక్షర వేదం/హనుమకొండ, జూన్ 6:** ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని, పేదవాడి సొంత ఇంటి కలనుసాకారం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డిది అని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. శుక్రవారం పర్వతగిరి మండల కేంద్రం లోని గాయత్రి ఫంక్షన్ హాల్ నందు పర్వతగిరి మండల పరిధిలోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమానికి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు, ఎంపీ కడియం కావ్య జిల్లా కలెక్టర్ సత్య శారద దేవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ గారితో కలిసి 249 మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు సుమారు రూ. 12 కోట్ల 45 లక్షల రూపాయలు విలువ గల మంజూరు పత్రాలను అందజేశారు.%అ%తొలుత ఎమ్మెల్యే నాగరాజుకి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి మహిళల కోలాటాల నడుమ తమ అభిమాన నాయకుడినీ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.. వర్ధన్నపేట నియోజకవర్గంలో 90శాతం అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యాయని, ఎక్కడా అవినీతి లేకుండా లబ్ధిదారుల ఎంపిక జరిగిందని ఇందుకు ఇందిరమ్మ కమిటీ సభ్యులకు, గ్రామ, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. గతంలో పదవులు, పథకాలు అమ్ముకున్నారని, కానీ ఇప్పుడు అలా కాదని అన్నారు. ఎదుటి వారు తప్పుచేశారని మనం చేయవద్దని, మనం నిజాయితీగా పని చేద్దామని, పేద ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారికీమనకు తోచిన సహాయం చేద్దామని పిలుపునిచ్చారు. గ్రామాలలో అందరినీ సమన్వయం చేసుకొని సమిష్టి నిర్ణయంతో లబ్ధిదారుల ఎంపిక జరగాలని అన్నారు. వచ్చే మూడు ఏళ్లలో అర్హులైన ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు వస్తాయని హామీ ఇచ్చారు. ఎక్కడా, ఎవరికీ నయా పైసా ఇవ్వొద్దని సూచించారు. గత 10 బిఆర్ఎస్ ప్రభుత్వం దోచుకున్న సొమ్ము అంతా సోషల్ మీడియాలో పెట్టి కాంగ్రెస్ పార్టీ మీద బుద్ధి జల్లే ప్రయత్నం చేస్తూ ప్రజలను మభ్యపెడుతూ నాటకాలు ఆడుతూ ఇప్పుడు కొత్తగా లిక్కర్ రాని అలియాస్ కవిత మళ్లీ తెలంగాణలో దోచుకునేందుకు జాగృతి అని మళ్ళీ తెర మీదికి వస్తున్నారని విమర్శించారు. మా నాయకుడు రేవంత్ రెడ్డిని విమర్శించే ముందు ఒకసారి నిన్ను నువ్వు ఆలోచించుకో కవిత తస్మాత్ జాగ్రత్త నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడకుంటే తెలంగాణ సమాజం మిమ్మల్ని ఎవరు క్షమించరు.. అయ్యా బిడ్డ కలిసి ఆడుతున్న నాటకాలన్నీ ప్రజలందరూ గమనిస్తున్నారని, మీ పార్టీకి పుట్టగతులు లేకుండా ప్రజలు తగిన బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. అలాగే మీకు ఏ సమస్య ఉన్న నా డయల్ యువర్ ఎమ్మెల్యే 8096107107 కి ఫోన్ చేసి మీ సమస్య తెలియజేసే త్వరితగతన మీ సమస్య పరిష్కరించే విధంగా కృషి చేస్తాను అన్నారు.. ఈ కార్యక్రమంలో ఎంపిడివ, హౌసింగ్ పీడీ, ఏఈ, డిఈ అధికారులు, పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల భూ సమస్యలను తీర్చడానికి తీసుకొచ్చి గొప్ప చట్టం భూ భారతి

- భూ భారతి చట్టంలోని అప్పీలు ద్వారా భూ సమస్యలకు పరిష్కారన్న ఎమ్మెల్యే నాగరాజు





**అక్షర వేదం/హనుమకొండ, జూన్ 6 :**రైతులకు భూ భారత్ చట్టం ఒక వరం లాంటిదని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. శుక్రవారంభూ భారతి నూతన రెవెన్యూ చట్టం అమల్లో భాగంగా నేటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా భూ భారతీ సదస్సు కార్యక్రమంలో భాగంగా పర్వతగిరి మండల పరిధిలోని అన్నారం గ్రామంలో జరిగిన రెవిన్యూ సదస్సులో హన్మకొండ జిల్లా కలెక్టర్ సత్య శారద దేవితో కలిసి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాల్గొన్నారు. భూ భారతి రెవెన్యు సదస్సులో ఎమ్మెల్యే నాగరాజు ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్, జనరల్ డెస్క్ ల వద్ద సదుపాయాలను పరిశీలించి, రైతులు సమర్పించిన దరఖాస్తులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి పోర్టల్ ద్వారా అనేకమంది పేద రైతులు ఇబ్బందులకు గురయ్యారని వేల ఎకరాల భూములు గల్లంతయ్యాయని ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకురానున్న భూభారతి చట్టం ద్వారా రైతులకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. గతంలో ఉన్న ధరణిలో అనేక లోపాలు ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ధరణి స్థానంలో కొత్త చట్టాన్ని తీసుకువచ్చేందుకు మేధావులు, రైతు సంఘాలు, అందరితో చర్చించి గత చట్టంలోని లోపాలను సవరిస్తూ కొత్త చట్టం భూ భారతిని తీసుకు వచ్చిందన్నారు. లోపభూయిష్టంగా ఉన్న ధరణి వల్ల పట్టా జారీలో ఏదేని పొరపాటు జరిగితే అప్పీలు చేయడానికి అవకాశం లేదని, రైతులు సివిల్ కోర్టు చుట్టూ తిరగాల్సి వచ్చేదని దానివల్ల ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. తమ ప్రభుత్వం అధికారం లోకి వస్తే ధరణి స్థానంలో భూ భారతి తెస్తామని చెప్పిన ప్రకారం సీనియర్ అధికారులతో అన్ని రాష్ట్రాల్లో విచారణ చేసి సులువైన పటిష్టమైన చట్టాన్ని అమల్లోకి తెచ్చినట్లు తెలిపారు. భూములు కొన్నా, అమ్మినా లైసెన్స్ సర్వేయర్ ద్వారా హద్దులతో మ్యాపు తయారు చేసి పట్టాదారు పాసు పుస్తకాల్లో నమోదు చేస్తారని తద్వారా భూమి గుర్తింపుకు అవకాశం కలుగుతుందని తెలిపారు. తహసీల్దార్ ద్వారా ఏదేని పొరపాటు జరిగితే ఆర్డిఓ, ఆర్డిఓ నుండి కలెక్టర్, కలెక్టర్ నుండి భూ ట్రిబ్యునల్ నకు వెళ్ళడానికి అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఉచిత న్యాయ సహాయ సేవలు అందించడానికి అవకాశం కల్పించారని అన్నారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 31వ తేదీన రికార్డుల నవీకరణలను చేయడానికి అవకాశం కల్పించినట్లు తెలిపారు. ప్రజలకు ఆధార్ ఎలా ఉందో అలానే భూములకు భూదార్ జారీ చేయనున్నట్లు తెలిపారు. ఈ సదస్సుల్లో దరఖాస్తు చేసుకున్న వారికి దరఖాస్తులను పరిశీలించి వచ్చే నెల జూన్ 2 న పట్టా పాస్ పుస్తకాలను అందజేయనున్నట్లు ఎమ్మెల్యే నాగరాజు సభ ముఖంగా తెలిపారు. అలాగే మీకు ఏ సమస్య నా డయల్ యువర్ ఎమ్మెల్యే 8096107107 సమస్యలను పరిష్కరించుకోవాలని ఎమ్మెల్యే నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వెంకట్ స్వామి, రెవిన్యూ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, రైతులు తదితరలు పాల్గొన్నారు.

# కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ పథకాలను దివ్యాంగులు పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవాలి: జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే



**అక్షర వేదం/గద్వాల్ ప్రతినిధి జూన్ 6:** గద్వాల జిల్లా కేంద్రంలోని జిల్లా కలెక్టర్ ఐడీఓసీ సమావేశం హాల్ నందు మహిళలు,శిశు, వయోవృద్ధులు,దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ సహకారంతో అలిమ్కో సంస్థ ద్వారా జిల్లాలోని 93 మంది దివ్యాంగుల కు రూ.21.27 లక్షలతో 114 పరికరాలను గద్వాల్ శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి ,జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ చేతుల మీదుగా అందజేశారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ....లిసమాజంలో ప్రతి దివ్యాంగులు అభివృద్ధి చెందడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు.దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం ఎప్పుడూ వినడానికి, పరిష్కరించడానికి సిద్ధంగా ఉంటుందని తెలిపారు.కేంద్ర ప్రభుత్వ మద్దతుతో ఆర్టిఫిషియల్ లింబ్స్ మాన్యుఫ్యాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సహకారంతో జిల్లాలోని గట్టు మండలంలో గత సెప్టెంబర్ 28న నిర్వహించిన ప్రత్యేక శిబిరంలో అర్హులైన దివ్యాంగులను గుర్తించి, ఇప్పుడు వారికి అవసరమైన అత్యాధునిక పరికరాలను అందజేస్తున్నట్లు తెలిపారు. దివ్యాంగుల సంక్షేమం కోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో పథకాలను అమలు చేస్తున్నాయని,అందులో భాగంగా ప్రతి దివ్యాంగుడు యుడీఐడి కార్డ్ పొందడం ద్వారా దేశంలో ఎక్కడైనా ఆయా సదుపాయాలు పొందగలరని అన్నారు.ప్రభుత్వం ద్వారా రూ.4000 పింఛన్, ఉద్యోగాల్లో 4% రిజర్వేషన్,ఆర్థిక సహాయ సబ్సిడీలు వంటి అనేక పథకాలు అమలులో ఉన్నాయని వివరించారు.త్రైసైకిళ్లు 28,బ్యాటరీతో నడిచే త్రైసైకిళ్లు 35,వీల్ చైర్లు 7,వాకింగ్ స్టిక్స్ 8,క్రచెస్ 4,బీటీఈ డిజిటల్ హెయిరింగ్ ఎయిడ్స్ (జింక్ ఎయిర్ బ్యాటరీస్‌తో) 16, టీఎల్ యం కిట్లు 12,సుగమ్య కేన్ 2 ,స్క్రీన్ రీడర్‌తో కూడిన స్మార్ట్‌ఫోన్‌లు 2 పంపిణీ మొత్తం 114 పరికరాలు చేయడం జరిగిందని తెలిపారు.మీరు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం ఎల్లప్పుడూ ఉంటుందని స్పష్టం చేశారు.ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను సద్వినియోగం చేసుకుంటూ ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలాని సూచించారు.గద్వాల్ ఎమ్మెల్యే మాట్లాడుతూలి దివ్యాంగుల కోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాయని తెలిపారు.కేంద్ర ప్రభుత్వ సహకారంతో అలిమ్కో సంస్థ ద్వారా గట్టు, కె.టి దొడ్డి మండల పరిధిలోని వివిధ గ్రామానికి చెందిన దివ్యాంగుల కు త్రైసైకిళ్లు,బ్యాటరీ త్రైసైకిళు ,,వీల్ చైర్లు, అవసరమైన ఇతర పరికరాలను పంపిణీ చేస్తునట్లు తెలిపారు. దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుందని తెలిపారు.జిల్లాలో 93 మంది దివ్యాంగులకు రూ. 21.27 లక్షల విలువైన 114 పరికరాలను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.ప్రతి ఒక్క దివ్యాంగుల కు అందించిన పరికరాలను సమర్థవంతంగా ఉపయోగించాలని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని అందిరికీ అవకాశాలు అందించేందుకు ప్రభుత్వంతో కలిసి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ, నర్సింగ రావు,జిల్లా సంక్షేమ అధికారి సునంద,ఆల్మికో ప్రతినిధి సునీత దాస్, జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, పటేల్ ప్రభాకర్ రెడ్డి మాజీ ఎంపీపీ విజయ్ మాజీ జెడ్పిటిసి రాజశేఖర్ మాజీ వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు,దివ్యాంగులు,తదితరులు పాల్గొన్నారు.



## సమయపాలన పాటించని రేషన్ షాప్ డీలర్లు

**అక్షర వేదం/గోదావరిఖని: జూన్ 6:** రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని రేషన్ దుకాణాలు శుక్రవారం సర్వర్ డౌన్ పేరుతో అర్ధంతరంగా మూసివేశారు.ఉదయం ఎప్పటిలాగే దుకాణాలు తెరిచిన డీలర్లు కొద్ది సేపటికే సర్వర్ డౌన్ అంటూ లబ్ధిదారులను మరుసటి రోజు రమ్మని పంపించే ప్రయత్నం చేశారన్నారు.శుక్రవారం విజిలెన్స్ ఎన్ ఫోర్స్ మెంట్,పౌర సరఫరాల శాఖ అధికారులు తనిఖీల కోసం వస్తున్నారన్న సమాచారం ముందే లీక్ కావడంతోనే డీలర్లు ఒక్కసారిగా బంద్ పెట్టి ఉడాయించినట్లు తెలుస్తోంది..

## ఖనిలో ఘనంగా అభిమాన సంఘాల ఐక్య వేదిక జిల్లా అధ్యక్షుడు కాంపల్లి సతీష్ జన్మదిన వేడుకలు



**అక్షరవేదం/గోదావరిఖని: జూన్06:** ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, సినీ హీరోల అభిమాన సంఘాల ఐక్య వేదిక జిల్లా అధ్యక్షుడు కాంపల్లి సతీష్ జన్మదిన వేడుకలు రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ఘనంగా నిర్వహించారు. కాంపల్లి సతీష్ పుట్టిన రోజును పురస్కరించుకొని శుక్రవారం గాంధీ నగర్‌లోని ఎండిహెచ్‌డబ్ల్యూఎస్ పిల్లల ఆశ్రమంలో పిల్లల మధ్య కాంగ్రెస్ పార్టీ 27వ డివిజన్ అధ్యక్షుడు కల్వల రంజిత్ ఆధ్వర్యంలో కాంపల్లి సతీష్ చేతుల మీదుగా కేక్ కట్ చేయించి, పిల్లలకు స్వీట్లు, నోట్‌బుక్స్, పెన్నులు, పరీక్షలు ప్యాడ్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య

- త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగ
- అల్లా దయతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి

**అక్షరవేదం/హనుమకొండ జూన్ 6:** వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముస్లిం సోదర, సోదరీమణులకు ఈద్ ఉల్ అధా (బక్రీద్ )పండుగ శుభాకాంక్షలు తెలిపారు. త్యాగం, సహనం బక్రీద్ పండుగ ఇచ్చే సందేశాలన్నారు. "దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ.. ఈ పండుగ జరుపుకొంటారన్నారు. భక్తి భావం, విశ్వాసం, కరుణ, ఐక్యతకు సంకేతమైన ఈ పండుగను భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకోవాలన్నారు. ఈ పండుగ సోదర భావం, ఐక్యతకు ఆదర్శంగా నిలుస్తుంది" అని అన్నారు. అల్లాహ్ ఆశీస్సులు ప్రజలందరికీ ఎల్లప్పుడూ ఉండాలని అభిలషించారు. అల్లా దయతో ప్రజలు సుబిక్షంగా ఉండాలని ప్రార్థిస్తున్నానని వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య పేర్కొన్నారు.

## నాణ్యమైన ఆహారము అందించాలి.!

- ఇన్చార్జి డిఈఓ మధుసూదన్

**అక్షరవేదం/హనుమకొండ, జూన్ 6:** జిల్లాస్థాయిలో కొత్త మెనూ ప్రకారము నాణ్యమైన ఆహారం పదార్థాలను వండి వడ్డిం చాలని అన్నారు.నిర్దేశించిన 50పి ప్రకారము ఆహార పదా ర్థాలను వండాలని కేజీబీవి,టిఆర్ఐజిఎస్, యుఆర్ఎస్ గర్ల్స్ హాస్టల్ నందు పని చేసే వంట సిబ్బందికి ఒకరోజు శిక్షణ నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమం కేజీబీవి హనుమకొండ నందు నిర్వహించారు ఇందులో 67 మంది వంట సిబ్బంది పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా హనుమకొండ ఇన్చార్జి డిఈవో మధుసూదన్ హాజరై మాట్లాడుతూ శిక్షణ కార్యక్రమంలో మెను లో మారిన వంటకాలు నేర్చుకుని అమలు చేయాలని అన్నారు. సరైన పోషకాలతో కూడిన రుచికరమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని సూచించారు. జిఈసిఓ సునీత, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ డిఆర్పి సునీత ఇతర సిబ్బంది పాల్గొన్నారు



# ఉపాధిరంగంగా ఫుడ్ ప్రాసెసింగ్



**● పటిష్టంగా వ్యవసాయ అనుబంధ రంగం**

**● ఉపాధి, ఉద్యోగాలకు ఇదే సరైన మార్గం**



**న్యూఢిల్లీ,జూన్6:** వ్యవసాయంరంగం అతిపెద్ద ఉత్పాదక రంగంగా మారేలా ప్రణాళికలు రూపొందించుకోవాల్సిన అసవరం ఉందని వ్యవసాయరంగ నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. సస్యవిప్లవానికి నాంది పలికేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలకు పూనుకోవాల్సిన తరుణమిదేనని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు స్పష్టమైన వ్యవసాయిక విధానం లేకపోవడం రైతుల పాలిట శాపంగా మారిపోయింది. ఫ్రీ మార్కెట్ అనేది ఒక అభూత కల్పన మాత్రమే అయ్యింది. దేశ ఆర్థిక వ్యవస్థ 8నుంచి 9శాతం వరకూ వృద్ధి జరుగుతున్న ప్పటికీ, వ్యవసాయ ఉత్పత్తులు పెరుగుతన్నా రైతుల ఆర్థిక వ్యవస్థ మాత్రం బాగుపడడం లేదు. అవసరం లేకున్నా ఇబ్బడిముబ్బడిగా ఆహారధాన్యాలను దిగుమతి చేసుకోవడం కూడా రైతులకు శాపంగా మారింది. కూలీ కోసం పట్టణాలకు తరలి వెళుతున్న వారిని ఆదరించి వ్యవసాయం వైపు మళ్లించాలని సూచిస్తున్నారు. అలా చేయడంవల్ల ఆధునిక వ్యవసాయరంగం మారగలదని అన్నారు. ఇప్పుడు పండుతున్న పంటలకు కూడా సరైన ప్రాసెసింగ్ యూనిట్లు లేవని అంటున్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు పెంచితే ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని అంటున్నారు. ఇలాంటి యూనిట్లు పెట్టేవారిని ప్రోత్సహించాలి. బహుళ జాతి కంపెనీలకూ ఎర్ర తివాచీలు పరుస్తున్న ప్రభుత్వాలు రైతులను అనుత్పాదక రంగాలుగా చూస్తున్న తీరు దారుణం కాక మరోటి కాదు. రైతులను ఓటు బ్యాంకుగా చూడకుండా మనకు పట్టెడు అన్నం పెట్టే తల్లిగా చూసుకోవాలి. ఇకపోతే విదేశాల నుంచి నూనెల దిగుమతి వేరుశనగ రైతులకు శరాఘాతంగా మారింది. పంటల విధానంలో శాస్త్రీయ దృక్పథం లోపించడం, సేంద్రియ ఎరువుల బదులు రసాయన ఎరువులు వాడడం వల్ల భూమిా సారం తగ్గుతోంది. ఏ పంటపండించినా గిట్టుబాటు ధరలు లభించడం లేదు. దీనికి తాజా ఉదాహరణ కంది, మిర్చి పంటలే. రైతులని కాపాడుకుని, వ్యవసాయాన్ని పండగ చేస్తామంటున్న ప్రభుత్వాలు ఆ దిశగా అడుగులు వేయాలి. చిత్తశుద్ధితో పనిచేసే వ్యవస్థను రూపొందిం చాలి. ఈ ఆధునిక ఆర్థిక వ్యవస్థలో రైతుల సమస్యలు మరింత జఠిలం అవుతున్నాయే తప్ప పరిష్కారం కావడం లేదు. వంటనూనెల మిల్లలును దేశీయంగా రూపొదించి, మన నూనెలను మనమే వాడగలిగేలా చేయాలన్నారు. కల్తీలు కూడా రైతును కాటేస్తున్నాయి. మన అసవరాలకు సరిపడా కందులు, మిరప, ఇతర పంటలను రైతులు చెమటోడ్చి పండించినా వాటిని కొనుగోలు చేయడం లేదు. ఇతర దేశాల నుంచి ఆహార ధాన్యాల దిగుబడి తక్షణం ఆగిపోవాలని అన్నారు. అప్పుడు మన అసవరాలకు అనగుణంగా పంటల విధానం వస్తుందని అన్నారు. దేశీయంగా ఉపాధి అవకాశాలు పెంచుకుంటూ.. ఉత్పత్తి రంగాలకు ఊతమిచ్చేలా సాగాల్సి ఉంది. అందుకు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను పెంచుకోవాల్సి ఉంది. మరోవైపు ప్రతి సంవత్సరం వేలాది మంది రైతులు పట్టణాలకు వలస వెళ్ళి దినసరి కూలీలుగా మారు తున్నారు. చిన్నాచితక వ్యాపారాలతో తోపుడు బళ్లు నడుపుతున్నారు. వ్యవసాయ భూమి లేని కూలీలు కౌలుకు తీసుకొని నష్టాలపాలయి బ్రతుకునీడ్చ లేక,అవమానం భరించలేక, చివరికి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఇప్పుడు అనేకమంది మళ్లీ వ్యవసాయం వైపు మళ్లుతున్నారు. వారి శక్తి సామర్థ్యాలను ఉపయోగించుకునేలా చేయాలి. ఈ క్రమంలో విదేశాలకు భారీగా ఎగుమతి చేసేలా పంటలు పండించగలగాలి. దీంతో మనకు విదేశీమారకం కూడా ఆదా కాగలదు. అలా పంటలు పండించే సత్తా మన రైతాంగానికి ఉందని గుర్తుంచుకోవాలి. మన రైతులనే ప్రోత్సహించి మన పంటలనే కాపాడుకునేలా రైతాంగ విధానాలు వస్తే తప్ప వారు బతికి బట్ట కట్టేలా లేరు. రైతుల సమస్యలను పట్టించుకునే దిశగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కీలక నిర్ణయాలు తీసుకోవాలి. ఏటా ఒక విధానంగా గాకుండా, రుణ మాఫీలు అవసరం లేని విధంగా రైతులు స్వయం సమృద్ధిగా ఎదిగేలా చేయాలి.

# పత్తి సాగుకే రైతుల మొగ్గు

**● సోయాతో నష్టాలు తప్పవన్న భయం**

**ఆదిలాబాద్,జూన్6:** ఆదిలాబాద్ జిల్లాలో ఏటా పత్తి సాగుకే రైతులు మొగ్గు చూపుతున్నారు. ఈ ఏడాది పత్తి పంట సాగు వైపే రైతులు మళ్లీ పరుగులు తీస్తున్నారు. గత అనుభవంతోనే ఈసారి పత్తి పంటను సాగు చేసేందుకు రైతులు అధికంగా ఆసక్తి చూపుతున్నారు.వర్షాధార పంటగా సాగయ్యే పత్తికి జిల్లా వాతావరణం అనుకూలంగా ఉండడంతో పాటు నల్లరేగడి భూముల్లో అధిక దిగుబ డులు రావడమే అసలు కారణమని రైతులు చెబుతున్నారు. అధికారులు మాత్రం మిశ్రమ పంటలను సాగు చేస్తేనే మంచి ఫలితా లు వస్తాయని సూచిస్తున్నారు. రైతులు స్వయంగా పత్తి పంటను సాగు చేసిన అనుభవంతోనే ముందుకు సాగుతున్నారు. తొలకరి వర్షాలకే పత్తి పంటను విత్తుతే చీడ పీడల నుంచి తట్టుకుని అధిక దిగుబడులు వస్తాయని పేర్కొంటున్నారు. వాణిజ్య పంటగా పత్తి పంటతో అప్పులు తీరే అవకాశం ఉందని రైతులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. గత కొన్నేళ్లుగా సంప్రదాయ పంటల సాగుతో రైతులకు భారీ నష్టాలు వస్తున్నాయని భావించిన ప్రభుత్వం గత ఏడాది నుంచి పత్తి పంట సాగును ప్రోత్సహిస్తూ వస్తోంది. దీంతో ప్రత్యామ్నాయ పంటలైన సోయా, కంది పంటల సాగు తగ్గుతూ వస్తోంది. పంట చేతికి వచ్చే సమయంలో సోయా, కంది పంటలకు గిట్టుబాటు ధర లేక రైతులు తీవ్రంగా నష్టపోతూ లబోదిబో మంటున్నారు. ఇలాంటి పరిస్థితు ల్లో ఈ ఏడాది పత్తి పంటనే సా గు చేసేందుకు జిల్లా రైతులు అ ధికంగా ఆసక్తి చూపుతున్నారు. అయితే అధికారులు భావిస్తున్నట్లుగా మిశ్రమ పంటల సాగు విస్తీర్ణం తగ్గి సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగే అవకాశం కనిపిస్తుంది.అంచనాలకు మించిన ధరలుఅంతర్జాతీయ మార్కెట్‌లో ధరల ఎచ్చుతగ్గుల కారణంగా పత్తి పంటకు ధరలు ఉండవని ప్రచారం జరిగినప్పటికీ గతేడు పత్తి పంటల ధరలు అంచనాలకు మించి ధర పలికింది. పంట చేతికి వచ్చినప్పటి నుంచి కొనుగోలు ముగిసే వరకు మద్దతు ధరను మించిన ధరలేదక్కాయి. తెల్ల బంగారం సిరులు కురిపించడంతో ఈ సారి కూడా రైతులు పత్తి పంటపై భారీ ఆశలు పెట్టుకుంటున్నారు. దీంతో ఈ ఖరీఫ్‌లో జిల్లాలో 20వేల ఎకరాలకు పై గా పత్తి పంట సాగు విస్తీర్ణం పెరిగిందని అధికారులే చెబుతున్నారు. ఇప్పటికే రైతులు విత్తనాలను కొనుగోలు చేసి తొలకరి వర్షం కోసం ఎదురు చూస్తున్నారు. ఒక ఏడాది నష్టం వచ్చిన మరో ఏడాది ఆదుకోకపోతుందా అనే భావనతో పత్తి పంటను సాగు చేసేందుకు రైతులు ఎక్కువగా ఆసక్తి చూపుతున్నారు. అయితే ధరలు భాగానే ఉన్న పెట్టుబడి ఖర్చులు మరింతగా పెరిగి పోవడంతో లాభాలు అంతంత మాత్రంగానే వస్తున్నాయని రైతులు వాపోతున్నారు. జిల్లా సాగు భూమి విస్తీర్ణం 5 లక్ష ల 71 వేల ఎకరాలు కాగా ఈ సారి 3లక్షల 95వేల 200 ఎకరాలలో పత్తిపంట సాగయ్యే అవకాశం ఉందని అధికారులు పేర్కొంటున్నారు. ఖరీఫ్ పంటల సాగుకు వ్యవసాయశాఖ అధికారులు ప్రణాళికలను సిద్ధం చేశారు. గతేడా కంటే ఈ ఏడాది సాగు విస్తీర్ణం గణనీయం గా పెరుగనుంది. మూడు నాలుగేళ్లుగా విస్తీర్ణం తగ్గినా గత ఏడాది ధరలు పుంజుకోవడంతో ఈసారి సాగుపై రైతులు ఎక్కువగా ఆసక్తి చూపుతున్నారు.



# సమయపాలన ముఖ్యం ! (ఆధ్యాత్మికం )



**తిరుమల,జూన్6:** భిష్యత్ కోసం చేసే ఆలోచనలు ఫలించాలంటే కార్యాచరణ కూడా ముఖ్యం. గాలిలో దీపం పెట్టి దేవుడా అంటే కుదరదు. ఒక్కోసారి ప్రణాళికులు విఫలం అవుతుంటాయి. అలాగని అధైర్య పడవద్దు. పదేపదే ప్రయత్నాలు చేయడం కూడా మానవద్దు. భవితకోసం చేసే ఆలోచనలు, కనే కలలు, అభిలాషలు, లక్ష్యాలు, కార్యాచరణ పథకాలు... వేటినైనా ఈ క్షణం నుంచే అమలు పరచాలి. జ్వరానికి ఔషధం ఈ క్షణం నుంచే తీసుకోవాలి. కూతురి పెళ్ళి చేయాలనుకొంటే ఆ శుభకార్యానికి అవసరమైన యత్నాలకు ఈ క్షణమే శుభకరం. ఈ క్షణం ఎలా ఉపయోగించుకొన్నామా అన్నదానిపైనే రాబోయే క్షణాల్లో ఫలితాలు ఉంటాయి. నిన్న అన్నది గతం. రేపు అనేది ఎవరూ ఊహించని రహస్యం. ఈ క్షణాలు ఒక బహుమానం. వాటిని ఆస్వాదించాలి. చింతించడం వల్ల నిన్నటి బాధ తీరదు. ఏమవుతుందోననే దిగులువల్ల రేపు సంభవించే సంఘటనలో మార్పు రాదు. గతానికి, భవితకు వారధి ఈ క్షణం. మన వెనక గతం ఉంది. దానినుంచి నేర్చుకోవాలి. మన ముందు భవిష్యత్తు ఉంది. దానికోసం సిద్ధం కావాలి. కానీ ఈ క్షణం మనది... దానిలో జీవించాలి. క్షణాలు గడిచే కొద్దీ గంట గడచిపోతుంది. గంటలు గడచిపోతే రోజులు గతాలవుతాయి. మనం విశ్రాంతి తీసుకోవలసింది ఎప్పుడంటే... అందుకు బొత్తిగా మనకు సమయం లేనప్పుడే! అందువల్ల సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలి. సమయపానల మన ప్రణాళికలో భాగం కావాలి.

# ఖరీఫ్ ప్రణాళిక సిద్ధం

**● సబ్సిడీపై విత్తనాల సరఫరా**



**గుంటూరు,జూన్6:** ఈ ఏడాది ఖరీఫ్‌లో సాధారణ సాగు విస్తీర్ణం జరుగుతుందని వ్యవసాయ శాఖ అంచనా వేస్తోంది. ఈ మేరకు ఖరీఫ్ ప్రణాళికలను వ్యవసాయ అధికారులు సిద్ధం చేశారు. తొలకరి జల్లులు కురవగానే వరిసాగు చేసే పొలాల్లో పచ్చి రొట్టె ఎరువు సాగు చేయాలని వ్యవసాయ శాఖ రైతులకు సూచిస్తోంది. గ్రామాల్లో వ్యవసాయ సదస్సులు నిర్వహించి పంటల సాగుపై వ్యవసాయ అధికారులు సూచనలు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. సబ్సిడీపై రైతులకు పచ్చిరొట్ట ఎరువు సాగుకు విత్తనాలు పంపిణీ వ్యవసాయ శాఖ చేపట్టింది. పిల్లి పెసర, జను ము, జీలుగ విత్తనాలు సబ్సిడీపై పంపిణీ చేస్తున్నట్లు వ్యవసాయ శాఖ అధికారి ఒకరు తెలిపారు. ఖరీఫ్ సీజన్ పంటల సాగుకు అన్నదాతలు దుక్కులు దున్ని పొలాలను సిద్ధం చేస్తున్నారు. తొలకరి జల్లులు కురవగానే సాగు ఆరంభించేందుకు అన్నదాతలు విత్తన సేకరణలో నిమగ్నమయ్యారు. కోటి ఆశలతో రైతులు పంటల సాగుకు సమయత్తమయ్యారు.గత ఏడాది పంటల సాగు ఆశాజనకంగా ఉంది. సకాలంలో వర్షాలు కురవటం, సాగర్ జలాశయం నిండటంతో వరి, పత్తి, మిరప ప్రధాన పంటలు విస్తృతంగా సాగయ్యాయి. ఈ ఏడాది కూడా సకాలంలో వర్షాలు కురవాలని రైతులు వరుణుడిని ప్రార్థిస్తున్నారు. రుతుపవనాలు ప్రభావంతో మే నెలాఖరుకే వర్షాలు మొదలయ్యాయి. అయితే మధ్యలో మళ్లీ వారం రోజుల గ్యాప్ వచ్చింది.ఈయేడు భార వర్షపాతం నమోదు అవుతుందని వాతావరణశాఖ వెల్లడించింది. గత ఏడాది జిల్లా అంతట పంటల సాగు ఆశాజనకంగా ఉంది. ఖరీఫ్, రబీ సీజన్‌లలో సాధారణ విస్తీర్ణంలో 90 శాతానికి పైగా ఒక్క ఖరీఫ్‌లో పంటలు సాగు అయ్యాయి. గత ఖరీఫ్‌లో వరి, మిరప సాగు గణనీయంగా పెరిగింది. రబీలో కూడా విస్తృతంగా వరి సాగు చేశారు. పత్తి, అపరాల పంటల సాగు గత ఏడాది గణనీయంగా తగ్గింది. సకాలంలో వర్షాలు కురవటంతో గత ఏడాది జూన్ నెలాఖరుకు పత్తి సాగు ప్రారంభమైంది. ఈ ఏడాది పత్తి, మిరప, వరి విత్తనాలను పంపిణీ చేయాలని వ్యవసాయ శాఖ నిర్ణయించింది. వర్షాలు కురవగానే పత్తి సాగు చేసేందుకు రైతులు సిద్ధమయ్యారు. ఈ పరిస్థితి కానరావడం లేదు. పత్తి, మిరప విత్తనాలు పంపిణీ చేయాలంటే విత్తన ఒప్పందం తప్పనిసరి. ఈ పక్రియ ఇంకా ఒక కొలిక్కిరాలేదు. దీంతో విత్తన పంపిణీ జరుగుతుందా లేదా అనే సందేహాలు నెలకొన్నాయి. వరి విత్తనాలు కూడా పంపిణీపై ఇంకా స్పష్టత రాలేదు. డిమాండ్‌కు తగ్గట్టుగా ఏపీ సీడ్స్ వద్ద విత్తన నిల్వలు లేవు. విత్తన డిమాండ్‌పై మండలాల వారీగా వ్యవసాయ అధికారులు నివేదికలు సిద్ధం చేశారు. విత్తన సమస్యలు రైతులను వెంటాడే పరిస్థితులు ఏర్పడే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు విత్తన నిల్వలపై దృష్టి సారించాలి. అన్నదాతలు వ్యవసాయ పనులు మొదలు పెట్టారు. వీరి ఆత్రుతను విత్తనాలు వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు. డిమాండ్ ఉన్న ప్రత్తి విత్తనాల ప్యాకెట్‌ను అధిక ధరలకు విక్రయిస్తున్నారు. దీంతో రైతులు అదే బీటీ విత్తనం కొనుగోలుకు మక్కువ చూపుతున్నారు.

# వైవాహిక బంధంలోకి నటుడు అఖిల్

**● 8న అన్నపూర్ణలో వివాహ విందు**



తన బ్యాచిలర్ లైఫ్‌కు గుడ్‌బై చెప్పేశారు నటుడు అఖిల్ అక్కినేని. శుక్రవారం తెల్లవారుజామున ఆయన వైవాహిక బంధంలోకి అడుగుపెట్టారు. తన ప్రియురాలు జైనబ్ రవ్జీతో ఆయన వివాహం వేడుకగా జరిగింది. హైదరాబాద్‌లోని నాగార్జున నివాసంలో జరిగిన ఈ వివాహ వేడుకకు కుటుంబసభ్యులు, అత్యంత సన్నిహితులు, చిరంజీవి కుటుంబం, రాజమౌళి తనయుడు కార్తికేయ, దర్శకుడు ప్రశాంత్ నీల్, నటుడు శర్వానంద్‌తోపాటు పలువురు సినీ ప్రముఖులు హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించారు. దీనికి సంబంధించిన పలు ఫొటోలు, వీడియోలు ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారాయి. జూన్ 8న రిసెప్షన్ జరగనుంది. అన్నపూర్ణ స్టూడియోస్‌లో జరగనున్న ఈ వివాహ విందుకు సినీ, రాజకీయ ప్రముఖులు హాజరుకానున్నారు. దిల్లీకి చెందిన జైనబ్ థియేటర్ ఆర్టిస్ట్ మాత్రమే కాదు, సోషల్‌మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్ కూడా. ఇండియాలోనే కాదు దుబాయ్, లండన్‌లోనూ ఆర్టిస్ట్‌గా ఆమె రాణించారు. రెండేళ్ల క్రితం అఖిల్‌తో మొదలైన పరిచయం కాస్తా ప్రేమగా మారింది. ఇరు కుటుంబాల అంగీకారంతో ఒక్కటయ్యారు. జైనబ్ తండ్రి జుల్ఫీ రవ్జీ, నాగార్జున కుటుంబాల మధ్య కొన్నేళ్లుగా స్నేహబంధం ఉంది. అంతకుముందు అఖిల్ ఎంగేజ్మెంట్ జరిగినా పెళ్లి దగ్గర ఆగిపోయింది.

# హరిహర వీరమల్లు మరోమారు వాయిదా

**అధికారికంగా ప్రకటించిన చిత్ర బృందం**

పవన్ కల్యాణ్ హీరోగా నటిస్తోన్న సరికొత్త చిత్రం 'హరిహర వీరమల్లు'. అనుకున్నట్‌ఉలగానే వాయిదా పడింది. ఇప్పటికే ఈ సినిమా పలుమార్లు వాయిదా పడిన విషయం తెలిసిందే. జూన్ 12న ఇది విడుదలవుతుందని భావించిన అభిమానులకు మరోసారి నిరాశ ఎదురైంది. 'హరిహర వీరమల్లు' మరోసారి వాయిదా పడినట్లు టీమ్ మరోఆరు అధికారికంగా ప్రకటించింది. అచంచలమైన ఓపిక, నమ్మకంతో 'హరిహర వీరమల్లు' సినిమాకు తోడుగా నిలిచిన అభిమానులు, శ్రేయోభిలాషులు, సినీ ప్రేమికులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు. గతంలో ప్రకటించిన విధంగా జూన్ 12వ తేదీకి ఈ చిత్రాన్ని మీ ముందుకు తీసుకురావడానికి అవిశ్రాంత ప్రయత్నాలు చేస్తున్నాం. ఎంతో శ్రమించినప్పటికీ వివిధ కారణాల వల్ల ఆ రోజు సినిమాని విడుదల చేయలేకపోతున్నాం. కష్టమైనప్పటికీ తప్పనిసరి పరిస్థితుల్లో ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చింది. పవన్ కల్యాణ్ ఇమేజ్‌ను దృష్టిలోఉంచుకుని దీనిని మరింత గొప్పగా తీర్చిదిద్దాలనేది మా ఆలోచన. ప్రతి ఫ్రేమ్‌పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ, అద్భుతమైన చిత్రంగా మలిచే ప్రయత్నంలో నిమగ్నమై ఉన్నాం. అందుకే మేము మరికొంత సమయం తీసుకుంటున్నాం. మీ ఎదురుచూపులకు బహుమతిగా గొప్ప చిత్రాన్ని అందిస్తామని హామీ ఇస్తున్నాం అని టీమ్ ప్రకటించింది. సోషల్‌మీడియా వేదికగా జరిగే ప్రచారాలను ఏమాత్రం నమ్మవద్దని కోరింది. సినిమాకు సంబంధించిన విషయాలను తామే అధికారికంగా ప్రకటిస్తామని చెప్పింది. అంతేకాకుండా త్వరలోనే ట్రైలర్ రిలీజ్ కానుందని.. కొత్త విడుదల తేదీని కూడా ప్రకటిస్తామని టీమ్ వెల్లడించింది. హిస్టారికల్ యాక్షన్ మూవీగా ఈ సినిమా సిద్ధమవుతోంది. నిధి అగర్వాల్ కథానాయిక. మొఘల్ సామ్రాజ్యం నేపథ్యంలో సాగే కథ ఇది. కీరవాణి స్వరాలు అందిస్తున్నారు. రెండు భాగాల్లో దీనిని ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు.



# బాలీవుడ్‌లో మారుతున్న ట్రెండ్

**● హవా చాటుతున్న సౌత్ డైరెక్టర్లు**

బాలీవుడ్ ఇండస్ట్రీ తీవ్ర సంక్షోభంలో ఉంది. పెద్ద హిట్ వచ్చి చాలా రోజులు అవుతోంది. ఇక స్టార్ హీరోలు భారీ హిట్ కొట్టి ఏళ్లు గడుస్తోంది. బాలీవుడ్ నుంచి బలమైన సినిమాలు రాలేకపోతున్నాయి. ఈ క్రమంలో సౌత్ సినిమాలు బాలీవుడ్ ను దున్నేస్తున్నాయి. దీంతో బాలీవుడ్ హీరోలు సౌత్ డైరెక్టర్లతో సినిమాలు చేసేందుకు మంతనాలు జరుపుతున్నారు. ఇప్పటికే షారుక్ ఖాన్ అట్లీతో మూవీ చేసి భారీ హిట్ అందుకున్నాడు. మొన్ననే సన్నీడియోల్ కూడా తెలుగు డైరెక్టర్ గోపీచంద్ మలినేనితో మూవీ చేసి హిట్ అందుకున్నాడు. రణ్ బీర్ కపూర్ తో సందీప్ రెడ్డి వంగా మూవీ చేసి భారీ హిట్ ఇచ్చాడు. ఇలా సౌత్ డైరెక్టర్లు మంచి హిట్స్ ఇస్తుండటంతో బాలీవుడ్ హీరోలు సౌత్ వైపు చూస్తున్నారు. మంచి హిట్ డైరెక్టర్లను పట్టేసి మూవీలు చేస్తున్నారు. తాజాగా అమీర్ ఖాన్ కూడా లోకేష్ కనగరాజ్ తో మూవీ చేస్తున్నట్టు- ప్రకటించాడు. సల్మాన్ ఖాన్ కూడా తెలుగు డైరెక్టర్ తో మంతనాలు జరుపుతున్నట్టు తెలుస్తోంది. అమీర్ ఖాన్ తో వంశీ పైడిపల్లి సినిమా అంటూ మొన్నటి దాకా వార్తలు వచ్చాయి. హృతిక్ రోషన్ కూడా సౌత్ డైరెక్టర్ తో తన తర్వాత సినిమా ఉంటుందని సమాచారం అందుతోంది. ఇలా బాలీవుడ్ హీరోలు అందరూ సౌత్ డైరెక్టర్ల వైపే చూస్తున్నారు. పైగా సౌత్ డైరెక్టర్లు వారికి హిట్లు ఇస్తున్నారు. అదే వారిని సౌత్ వైపు చూసేలా చేస్తోంది.






# ప్రియదర్శితో మిత్రమండలి

టాలీవుడ్ నటుడు ప్రియదర్శి మరో కొత్త ప్రాజెక్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. గీతా ఆర్ట్స్ 2 బాధ్యతల నుంచి విరామం తీసుకున్న నిర్మాత బన్నీ వాస్, తన సొంత బ్యానర్ బన్నీ వాస్ వర్క్స్‌ని ప్రారంభించి, దానిలో మొదటి సినిమాగా ఒక కొత్త ఎంటర్‌టైనర్‌ను నిర్మించబోతున్నట్లు- ప్రకటించిన విషయం తెలిసిందే. మిత్రమండలి అంటూ ఈ సినిమాను తెరకెక్కించబోతుండగా.. బన్నీ వాసు ఈ సినిమాను సమర్పిస్తున్నారు. సప్త అశ్వ మీడియా వర్క్స్ మరియు వైరా ఎంటర్-టైన్‌మెంట్స్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. ప్రియదర్శి కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రంలో సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ నిహారిక క కథానాయికగా నటించబోతుంది. తాజాగా ఈ సినిమా ఫస్ట్ లుక్‌ని చిత్రబృందం విడుదల చేసింది. కామెడీ ఎంటర్-టైనర్‌గా రాబోతున్న ఈ సినిమాతో ఎస్ విజయేంద్ర దర్శకుడిగా పరిచయం కాబోతున్నాడు. ఆర్ఆర్ ధ్రువన్ సంగీతం అందించబోతున్నాడు. ఈ సినిమా బ్యాండ్ ట్రూప్ నేపథ్యంలో రాబోతున్నట్లు తెలుస్తుంది.




# రామాయణ్ కోసం కష్టపడుతున్న రణ్‌బీర్

యానిమల్ సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న బాలీవుడ్ స్టార్ రణ్‌బీర్ కపూర్ తన అప్‌కమింగ్ ప్రాజెక్ట్ 'రామాయణ్' కోసం సిద్ధమవుతున్న విషయం తెలిసిందే. దంగల్ దర్శకుడు నితేష్ తివారీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ కోసం రణబీర్ ఇప్పటికే చాలా కష్టపడుతున్నట్లు- తెలుస్తుంది. అయితే ఈ సినిమాలో రణ్‌బీర్ రాముడి పాత్రను పోషిస్తున్న విషయం తెలిసిందే. దీనికోసం రణ్‌బీర్ క్లీన్ షేవ్‌తో దర్శనమిచ్చాడు. సంజయ్ లీలా భన్సాలీ 'లవ్ అండ్ వార్' సినిమా కోసం మీసాలతో కనిపించిన రణ్‌బీర్ తాజాగా రామాయణ్ కోసం క్లీన్ షేవ్‌లో కనిపించడంతో ప్రస్తుతం ఇందుకు సంబంధించిన లుక్ వైరల్‌గా మారింది. ఈ సినిమాలో సౌత్ స్టార్ యష్ రావణుడుగా, సాయి పల్లవి సీతగా నటిస్తున్నట్లు- సమాచారం. ప్రస్తుతం ముంబైలోని ఫిలింసిటీలో 'రామాయణ్' కీలక సన్నివేశాల షూటింగ్ జరుగుతున్నట్లు- తెలుస్తుంది. ఈ సినిమాను రెండు భాగాలుగా విడుదల చేయనున్నట్లు- చిత్రబృందం ప్రకటించిన విషయం తెలిసిందే. మొదటి భాగం 2026 దీపావళికి, రెండో భాగం 2027 దీపావళికి విడుదల చేయాలని మేకర్స్ ఎ÷-లాన్ చేస్తున్నారు. ఈ సినిమాలో సన్నీ డియోల్ హనుమాన్‌గా, లారా దత్తా -కై-కేయిగా, అరుణ్ గోవిల్ దశరథుడిగా కనిపించనున్నట్లు- వార్తలు వస్తున్నాయి. అలాగే, కాజల్ అగర్వాల్ మండోదరి పాత్రలో నటించనున్నట్లు- సమాచారం.

# అమితాబ్ సినిమాలే మన హీరోలను నిలబెట్టాయ్

**ఆనాటి తెలుగు రీమేక్‌లపై ఆర్జీవీ సంచలన కామెంట్స్**

ఆర్జీవీ ఎప్పటికప్పుడు ఏదో ఒక సంచలన కామెంట్స్ చేస్తూనే ఉంటారు. అది ఎంత పెద్ద వివాదం అయినా ఆయన పెద్దగా పట్టించుకోరు. మరోసారి అలాంటి కామెంట్స్ చేశారు. తాజాగా ఆయన ఓ పాడ్ కాస్ట్ ప్రోగ్రామ్ లో పాల్గొన్నారు. ఇందులో మాట్లాడుతూ.. ఇప్పుడు బాలీవుడ్ ఇండస్ట్రీ పడిపోయింది. మన సినిమాలను వాళ్లు కాపీ కొడుతున్నారు. కానీ ఒకప్పుడు బిగ్ బీ సినిమాలే మన సౌత్‌కు స్ఫూర్తిగా ఉండేవి. అమితాబ్ బచ్చన్ సినిమాలను మన వాళ్లు కాపీ కొట్టేవారు. అప్పట్లో చిరంజీవి, రజినీకాంత్, ఎన్టీరామారావు, ఏఎన్నార్ బిగ్ బీ సినిమాలను రీమేక్ చేసేవాళ్లు. అలా చేయడం వల్లే ఇక్కడ హిట్లు కొట్టి స్టార్ హీరోలు అయ్యారు. బిగ్ బీ వల్లే మన వాళ్లు ఇక్కడ అభిమానులకు దేవుళు అయ్యారు. కానీ 1990లో అమితాబ్ కొంత బ్రేక్ తీసుకోవడం వల్ల మనవాళ్లు అదే మాస్ సినిమాలు తీస్తూ వచ్చారు. చాలా వరకు బిగ్ బీ వల్లే మన సౌత్ లో సినిమా ఇండస్ట్రీక్రి ఆదరణ పెరిగింది. కానీ ఆ విషయాన్ని ఎవరూ ఒప్పుకోరు. ఇప్పుడు బాలీవుడ్ చాలా పడిపోయింది. మన సినిమాలు అక్కడ రీమేక్ అవుతూ మంచి హిట్ కొడుతున్నాయి. పరిస్థితి ఎప్పుడూ ఒకేలా ఉండదు. ఒక్కోసారి ఒక్కో ఇండస్ట్రీ టైమ్ నడుస్తుందని వ్యాఖ్యానించాడు. జంజీర్ మొదలు ముఖద్దర్ కా సికిందర్ వరకు అనేక సినిమాలు తెలుగులో రీమేక్ చేశారు.



# 'ఆర్‌టి76' సినిమా షురూ

మాస్ మహారాజా రవితేజ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ల మాస్టర్, దర్శకుడు కిషోర్ తిరుమలతో కలిసి 'ఆర్‌టి76' ప్రాజెక్ట్ చేయడానికి సిద్ధంగా ఉన్నారు. ఎస్ఎల్‌వి సినిమాస్ బ్యానర్‌పై సక్సెస్ ఫుల్ నిర్మాత సుధాక ర్ చెరుకూరి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. క్రేజీ కాంబినేషన్‌లో రాబోయే ఈ చిత్రం గురువారం ముహూర్తపు వే డుకతో ఘనంగా ప్రారంభమైంది. దర్శకుడు కిషోర్ తి రుమల, రవితేజ సిగ్నేచర్ స్టయిల్, కామెడీతో కూడిన పూర్తి ఫ్యామిలీ ఎంటర్ టైనర్ ని రాశారు. అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునే ఈ కథలో రవితేజ తనదైన ఎనర్జీతో అలరించనున్నారు. అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో రవితేజ స్టైలిష్ అవతార్‌లో, డిజైనర్ సూట్ ధరించి కనిపిస్తున్నారు. ఎయిర్‌క్రాఫ్ట్ సీటులో హాయిగా కూర్చున్న అత ను, ముందు సీటుపై ఒక కాలు క్యాజువల్‌గా ఆనించి, ఒక చేతిలో వైన్ బాటిల్, మరో చేతిలో పుస్తకంతో కనిపించడం అదిరిపోయింది. ఇది ఇప్పటివరకు రవితేజ మోస్ట్ స్టైలిష్ లుక్‌ను సూచిస్తుంది.అతను పట్టుకున్న పు స్తకంలో 'సీ ఇట్ అండ్ సే ఇట్' స్పానిష్‌లో ఉంది, ఇది అతని పాత్రపై ఆసక్తిని పెంచుతోంది. బ్లాక్‌బస్టర్ ధమా కా కోసం చార్ట్‌బస్టర్ ఆల్బమ్‌ను అందించిన తర్వాత భీమ్స్ సిసిరోలియో ఈ చిత్రానికి రవితేజతో మళ్ళీ వర్క్ చేస్తున్నారు. ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ జూన్ 16 నుండి హైదరాబాద్‌లో ప్రారంభమవుతుంది. ఈ చిత్రం 2026 సంక్రాంతికి థియేటర్లలో రిలీజ్ కానుంది.

